జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
మంగళవారం 6, జనవరి 2026
www.prajajyothinews.com
పేజీలు :10

# కంటోన్మెంట్ ను జిహెచ్ఎంసి లో విలీనం చేయాలి

**- అసెంబ్లీలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ డిమాండ్**



హైదరాబాద్/ బోయిన్ పల్లి, జనవరి 5 (ప్రజా జ్యోతి): కంటోన్మెంట్ బోర్డును తక్షణమే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్ఎం)లో విలీనం చేయాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ సోమవారం అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరారు. నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడిన ఆయన, కంటోన్మెంట్ ప్రాంతం అనేక సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోకుండా వెనుకబడి ఉందని ఆవేదన

వివరాలు 8లో..



# మున్సిపల్ సెగ..

## చైర్మన్ పీఠం ఎవరికి బీసీ మహిళకేనా....? జనరల్ కేటగిరీనా....?



శామీర్ పేట్, జనవరి 05,(ప్రజాజ్యోతి) మూడుచింతలపల్లి మున్సిపాలిటీలో ఎన్నికల నగారా మోగకముందే రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఎటు చూసినా రిజర్వేషన్ల అంశమే ప్రధాన చర్చనీయాంశంగా మారింది. వార్డుల వారీగా రిజర్వేషన్లు ఎలా ఉండబోతున్నాయి.....? తమకు అవకాశం దక్కుతుందా లేదా...? అన్న ఉత్కంఠ అభ్యర్థుల్లో కనిపిస్తుంది. ఇప్పటికే ప్రధాన పార్టీలన్నీ రంగంలోకి దిగి కసరత్తు ముమ్మరం చేశాయి. మున్సిపాలిటీలో మొత్తం 24 వార్డులు ఉండగా, ఈసారి చైర్మన్ పీఠంతో పాటు వార్డు వారి రిజర్వేషన్లలో ఏ ఏ రిజర్వేషన్ లు వస్తాయోననీ ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా మూడుచింతలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ పదవి బీసీ మహిళకే దక్కుతుందని.. ఓ వర్గం, లేదు ఎస్సీ లేదా జనరల్ కోటాలోకి వచ్చే ఛాన్స్ ఉందని మరో వర్గం చర్చించుకుంటున్నారు. రిజర్వేషన్ల ప్రకటనకు, నామినేషన్ల స్వీకరణ మధ్య కేవలం కొద్ది రోజుల వ్యవధి ఉండే అవకాశం ఉండటంతో ఆశావహులు ఆందోళన చెందుతున్నారు.

వివరాల7లో..

# మార్చి నాటికి నక్సల్స్ ముక్త్ భారత్ లక్ష్యం

- ఏబీవీపీ లక్ష్యలను బిజెపి ప్రభుత్వం ముందుకు తీస్తుకుతుంది
- బ్యాలెట్ నమ్మిన పార్టీ బిజెపి
- బుల్లెట్ నమ్మిన పార్టీలు కనుమరుగు
- శంషాబాద్ లో జరుగుతున్న ఏబీవీపీ రాష్ట్ర 44వ ముగింపు సభలో పాల్గొన్న కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్



వివరాల2లో..

# ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి



వివరాలు 10లో..

## జోనల్ కార్యాలయంలో జిహెచ్ఎంసి అధికారులతో
# సమీక్ష సమావేశం




శేరిలింగంపల్లి,జనవరి 05 (ప్రజాజ్యోతి): శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో గౌరవ అడిషనల్ కమిషనర్ జి. శ్రీజన ఐఏఎస్, (శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్, కూకట్పల్లి) జోన్స్ అడిషనల్ కమిషనర్, హేమంత్ బోర?డే ఐఏఎస్ జోనల్ కమిషనర్ శేరిలింగంపల్లి, సూపర్టెండింగ్ ఇంజనీర్,శం కర్,ప్రశాంతి,డిప్యూటీ కమిషనర్ శేరిలింగంపల్లి,శశిరేఖ మియాపూర్ సర్కిల్,కృష్ణ మోహన్ రెడ్డి,నర్సింగ్ సర్కిల్,ప్రదీప్ అమెన్పూర్ సర్కిల్,సురేష్ పటాన్చేరు సర్కిల్ ఉప కమిషనర్లు మరియు ఆల్ ఎగ్జిక్యూటీ ఇంజనీర్స్ ఉంది డిప్యూటీ డైరెక్టర్,వెటర్నరీ ఆఫీసర్ గేమ్స్ ఇన్స్పెకర్

వివరాల4లో..

# మార్చి నాటికి నక్సల్స్ ముక్త్ భారత్ లక్ష్యం

-ఏబీవీపీ లక్ష్యలను బిజెపి ప్రభుత్వం ముందుకు తీస్తుకుతుంది
- బ్యాలెట్ నమ్మిన పార్టీ బిజెపి
- బుల్లెట్ నమ్మిన పార్టీలు కనుమరుగు
- శంషాబాద్ లో జరుగుతున్న ఏబీవీపీ రాష్ట్ర 44వ ముగింపు సభలో పాల్గొన్న కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్






**రాజేంద్రనగర్, జనవరి 05 (ప్రజా జ్యోతి)** మార్చి 2026 నాటికి నక్సల్ విముక్తి భారతే కేంద్ర ప్రభుత్వ లక్ష్యం అని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని ఎస్ఎస్ఆర్ కన్వెన్షన్ లో జరుగుతున్న ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర 44వ ముగింపు మహాసభలకు కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ ముఖ్యఅతిథిగా పాల్గొని గౌరీ జి యువ పురస్కార్ అవార్డుకు ఎంపికైన భీమనపల్లి శ్రీకాంత్ ను కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ సన్మానించి మూమెంట్తో పాటు 50 వేల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏబీవీపీ తో పాటు నీటి విద్యార్థి తరానికి గౌరీ శంకర్ జి ఐకాన్ గా మారారు అన్నారు. విద్యార్థి సమస్యల కొరకు ఎన్నో పోరాటాలు చేసి, ఎమర్జెన్సీ టైంలో జైలు జీవితాన్ని కూడా గడిపారన్నారు. విద్యార్థి నాయకులను కార్యకర్తలు తయారు చేయడంలో గౌరీశంకర్ దిట్టా అన్నారు. అప్పుడు నక్సల్స్ ప్రభావిత ఎక్కువగా ఉండేదని వారికి ఎదుఎట్టి పోరాడిన వ్యక్తి గౌరీ శంకర్ జీ అన్నారు. ఈ దేశం కోసం ధర్మం కోసం ప్రాణ త్యాగాలకైనా వెనకాడనే నిరంతరం శ్రమించి పోరాడే కార్యకర్తలు విద్యార్థి పరిషత్ కార్యకర్తలని అన్నారు దేశంలో ఆర్టికల్ 370 రద్దు చేయాలని విద్యార్థి పరిషత్ అనేక ఉద్యమ కార్యక్రమాలు నిర్వహించిందన్నారు. ఆర్టికల్ 370 రద్దు చేయడానికి ముఖ్య పాత్ర పోషించిన అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కార్యకర్తలు ఇదే స్పూర్తితో పని చేస్తూ దేశ అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. 370 ఆర్టికల్ రద్దు చేసిన ఘనత బిజెపి ప్రభుత్వాన్ని అన్నారు. 370 ఆర్టికల్ రద్దు సమయంలో పార్లమెంటులో నేను ఉండటం నా అదృష్టంగా భావిస్తున్నాను అన్నారు. అదేవిధంగా అయోధ్య దేవాలయం నిర్మాణంలో ఎంతోమంది కర సేవకులు ప్రాణ త్యాగాలు చేశారన్నారు. అలాంటి అయోధ్య లో భవ్య రామ మందిరం నిర్మించిన ఘనత కూడా బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీకే దక్కింది అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో విద్య హక్కు చట్టాల కొరకు ఏబీవీపీ మరింత ఉద్యమ రూపంలో పోరాటానికి సిద్ధంగా ఉండాలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్లలో 6000 ప్రభుత్వ పాఠశాలలు మూసేస్తే, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లలోనే 17 వేల ప్రభుత్వ పాఠశాలలో మూసివేసిందన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలంటే ఏబీవీపీ పోరాటాలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో అఖిలభారత సంఘటన మంత్రి బాలకృష్ణ జీ, దక్షణ క్షత్ర సంఘటన కార్యదర్శి చెరుకే శివకుమార్ జీ, ప్రాంత ప్రముఖ్ మాసాడి బాబురావు,ప్రాంత సంఘటన విష్ణువర్ధన్ జి, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రావుల కృష్ణ, రాష్ట్ర కార్యదర్శి మాచర్ల రాంబాబు, గ్రేటర్ హైదరాబాద్ ప్రముఖ్ రామకృష్ణ, హైదరాబాద్ సంఘటన మంత్రి రాజశేఖర్ జీ, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కందాడి శ్రీరామ్, శంషాబాద్ విభాగ్ సంఘటన మంత్రి మల్లికార్జున్ జీ, శంషాబాద్ విభగ్ కన్వీనర్ కళ్లెం సూర్య ప్రకాశ్ జిల్లా కన్వీనర్ పవన్, విద్యార్థులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# భూములు కోల్పోయిన రైతులకు న్యాయం చేయండి

**- శాసన మండలిలో చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి**



**(షాబాద్ ప్రజా జ్యోతి జనవరి 5)** ప్రభుత్వం పారిశ్రామిక ప్రగతి కోసం రైతుల నుండి తీసుకున్న భూములకు ప్రతిగా ఇవ్వాల్సినవి వెంటనే ఇచ్చి న్యాయం చేయాలని శాసనమండలిలో ప్రభుత్వ చీఫ్ విప్ డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి అన్నారు. తెలంగాణ శాసన సభల 25వ సమావేశం నాలుగో రోజు శాసనమండలి లో డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ నేతృత్వంలో సాగిన ప్రత్యేక ప్రస్తావన లలో ఆయన చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలంలో పరిశ్రమల కోసం భూములు ఇచ్చిన రైతుల పరిస్థితి పై వివరించారు. నియోజకవర్గంలోని షాబాద్ మండలంలో ఇలా టీజీఐఐసీకి పారిశ్రామిక ప్రగతి కోసం ప్రభుత్వం సుమారుగా 3000 ఎకరాల రైతుల భూమిని సుమారు 2000మంది రైతుల వద్ద సేకరించి అప్పగించడం జరిగిందన్నారు. తానూ మంత్రిగా పరిశ్రమల కోసం రైతులను ఒప్పించామని వివరించారు. ఈ నేపథ్యంలో చందన వెల్లి లో 1200 ఎకరాలు 650 మందివి, సీతారాంపురం లో 1150 ఎకరాలు 600 మంది రైతులవి, హైతాబాద్,మాచనపల్లి గ్రామాలకు చెందిన 500 ఎకరాలు 300 మంది రైతులవి అలాగే పెద్దవీడు గ్రామానికి చెందిన 150 ఎకరాలు 70 మంది రైతుల భూములను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని వేల్స్పున్,అమేజాన్ లాంటి బడా కంపెనీలకు ఇచ్చి పరిశ్రమలను స్థాపించారని చెప్పారు. అయితే భూములు కోల్పోయే సమయంలో రైతులకు ఎకరా భూమికి ఒక గుంట భూమిని, వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగాన్ని ఇస్తామని హామీ ఇచ్చిందని వివరించారు. కిరా అవసరం తీరిపోయిన తర్వాత వారికి ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా వారు ఇచ్చిన ఫిర్యాదులను అధికారులు చట్టబుట్టలో వేస్తున్నారని అన్నారు. భూములు స్వాధీనం చేసుకునేప్పుడు ఒక రకంగా, ఆ తర్వాత మరొక రకంగా ఉంటే పేద రైతుల పరిస్థితి ఏమవుతుందని ఆయన ప్రశ్నించారు. అప్పటి ప్రభుత్వం న్యాయం చేయలేదని ప్రస్తుతం మనం న్యాయం చేయాల్సి ఉంటుందని పేర్కొంటూ, లేకుంటే ప్రజలలో వ్యతిరేకతను నింపుతుందని చెప్పుకొచ్చారు. నాటి ప్రభుత్వం మాట ఇచ్చిన ప్రకారంగా వెంటనే స్పందించి భూములు కోల్పోయిన రైతులకు ఎకరం భూమికి గుంట చొప్పున భూమిని ఇవ్వాలని, అలాగే ప్రతి కుటుంబానికి ఉద్యోగం ఇవ్వాలని ఆయన వివరించారు. అధ్యక్షస్థానంలో ఉన్న డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ కూడా మహేందర్ రెడ్డి కి మద్దతుగా నిలిచారు. హైదరాబాద్ నగర పరిసరాల చుట్టూ ఇలా చాలామంది రైతులు భూమిని కోల్పోయారని వారికి న్యాయం చేయాలని డిప్యూటీ చైర్మన్ బండ ప్రకాష్ సైతం మంత్రికి సూచించారు. మంత్రి హజారుద్దీన్ స్పందిస్తూ ప్రభుత్వానికి నివేదిస్తామని అందరికీ అన్ని సౌకర్యాలు అందే విధంగా చూస్తామని హామీ ఇస్తామని చెప్పారు.

# పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్

**కూకట్ పల్లి, జనవరి 05 (ప్రజా జ్యోతి) :** పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ని సోమవారం టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ పరమేశ్వర్ రెడ్డి ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం శాలువా కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలపై చర్చించారు. పేద ప్రజలకు మేలు చేకూరేలా ప్రభుత్వం అభివృద్ధి సంక్షమ కార్యక్రమాలను చేపడుతుందని అభిప్రాయపడ్డారు.



# మన జననం తెలియకపోవచ్చు కానీ చావు చరిత్ర కావాలి

**-ఏనుగు సుదర్శన్ రెడ్డి**





**ఘట్కేసర్, జనవరి 5 (ప్రజాజ్యోతి)** ఘట్కేసర్ సర్కిల్ పరిధి గురుకుల్ కళాశాలలో స్వామి వివేకానంద 164వ జయంతి ఉత్సవాలను జనవరి 5 నుండి 12 వరకు స్వామి వివేకానంద జయంతి ఉత్సవ సమితి కన్వీనర్ హనుమాన్ ఆధ్వర్యంలో వివిధ పోటీ కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కబడ్డీ, క్రికెట్, వాలీబాల్, క్యారమ్స్తో పాటు వ్యాసరచన పోటీల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీపీ, మేడ్చల్ నియోజకవర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే ఏనుగు సుదర్శన్ రెడ్డి సొసైటీ బ్యాంక్ చైర్మన్ రామ్ రెడ్డి మాజీ చైర్ పర్సన్ ముల్లి పావని జంగయ్య యాదవ్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వివేకానంద జీవిత చరిత్రను, ఆయన యువతకు ఇచ్చిన సందేశాలను వివరించారు. విద్యలో ప్రతిభ సాధించడమే కాకుండా క్రీడల ద్వారా శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని విద్యార్థులకు సూచించారు. మన జననం ఎవరికి తెలియకపోయినా, మన చావు మాత్రం అందరికీ తెలిసే విధంగా ఉండాలి. అలాంటి జీవితం మన కార్యాచరణతోనే సాధ్యం". విద్య, క్రీడలు, సేవా భావన ద్వారా సమాజంలో తనకంటూ ఒక ముద్ర వేయాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు.

# వర్షపు నీటి కాలువ నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ వెంకటేష్ గౌడ్



**కూకట్ పల్లి, జనవరి 05 (ప్రజా జ్యోతి) :** శేర్లింగంపల్లి నియోజకవర్గం, అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని మహంకాళి నగర్, ఆశా నగర్, హైటెన్సన్ లైన్ రోడ్డు లో నూతనంగా నిర్మిస్తున్న వర్షపు నీటి కాలువ (బాక్స్ డ్రైన్) నిర్మాణ పనులను డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ మాట్లాడుతూ వర్షపు నీటి కాలువ నిర్మాణ పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు వినియోగంలోకి తీసుకురావాలని సంబంధిత అధికారులకు తెలియచేసారు. అలాగే భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా డ్రైనేజీ నిర్మాణ పనులను ముందస్తు ప్రణాళికతో పూర్తి చేయాలని అన్నారు. కార్యక్రమంలో యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్, సమ్మారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# పుణ్యభూమి ఇన్ఫ్రా కంపెనీ అధినేత అందే శ్రీరామ మూర్తి ని గజమాలతో సత్కరించిన కాపు వెల్ఫేర్ అసోసియేషన్



**కూకట్ పల్లి, జనవరి 05 (ప్రజా జ్యోతి) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, మచిలీపట్నం జిల్లా కాంగ్రెస్ కమిటీ గా పుణ్యభూమి ఇన్ఫ్రా కంపెనీ అధినేత అందే శ్రీరామ మూర్తి నియమితులయ్యారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి నియోజకవర్గం, పి హెచ్బి టెంపుల్ బస్ స్టాప్ లో కూకట్ పల్లి కాపు వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గజ పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మోతే పల్లి భరత్ కుమార్, రంగమోహన్, సుబ్బారావు, తుమ్మల మోహన్ కుమార్, చందు, అంజి, తదితరులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్‌లో జాతీయ పౌర సరఫరాల పతాక దుకాణం ప్రారంభం ఉ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్ జనవరి 5(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 294 డివిజన్ బహదురుపల్లి పరిధిలోని పోచంపల్లి డబుల్ రూమ్ ప్రాంతంలో శ్రీహరి ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర జాతీయ పౌర సరఫరాల పతాక దుకాణాన్ని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పేద ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యం అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి అర్హకుటుంబానికి ఆహార భద్రత కార్డు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రజా సంక్షమం కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పని చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంధాలయ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్ పి వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, మాజీ సర్పంచ్ రాము గౌడ్, మైసి శ్రీనివాస్ , కావలి గణేష్, యువజన సీనియర్ నాయకులు బొంగునూరి కిశోర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జక్కుల మల్లేష్ యాదవ్, ముత్యం రెడ్డి, అకుల ప్రేమ్ కుమార్, సదానందం మరియు డబల్ బెడ్ రూమ్ వాసులు పాల్గొన్నారు

# పిల్లల ఆనందమే కొత్త ఏడాదికి ఆహ్వానం



**కుత్బుల్లాపూర్ జనవరి 5(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని ఫస్ట్ ఎవెన్యూ కాలనీలో ఉన్న స్కోలా కిడ్జ్ ఉ ది డిజిటల్ ప్లే స్కూల్లో నూతన సంవత్సరాన్ని ఆనందోత్సాహాలతో ఘనంగా ఆహ్వానించి స్కూల్ డైరెక్టర్లు చక్రి,నాగదీప్ గౌడ్ మరియు కృష్ణ తేజ ఆధ్వర్యంలో ప్రతి విద్యార్థి ఫోటోతో ప్రత్యేకంగా రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించి, తల్లిదండ్రుల సమక్షంలో ప్రతి చిన్నారికి అందజేసి విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులకు హృదయపూర్వక నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి. ఈ కార్యక్రమంలో నార్లకంటి దుర్గయ్య, పెద్దింటి సాయిలు, శ్రీనివాస్ ముదిరాజ్, శ్రావణ్ కుమార్, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# జిహెచ్ఎంసిలో విలీనం తర్వాత శంషాబాద్ పరిస్థితి అధోగతి

- శంషాబాద్ లో నూతన విద్యుత్ మీటర్లు ఎందుకు ఇవ్వరు
- శంషాబాద్ చీకటి మయంగా మారింది
- విద్యుత్ మీటర్లు నిలిపివేత పై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్పందించాలి
- విద్యుత్ మీటర్లు ఇవ్వాలని శంషాబాద్ లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా
- పాల్గొన్న రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తిక్ రెడ్డి



**రాజేంద్రనగర్, జనవరి 05 (ప్రజా జ్యోతి)** జిహెచ్ఎంసిలో విలీనం తర్వాత శంషాబాద్ పరిస్థితి అధోగతిగా మారిందని బిఆర్ఎస్ పార్టీ రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి అన్నారు. శంషాబాద్ లో నూతన విద్యుత్ మీటర్ ఇవ్వనందుకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మంచర్ల శ్రీనివాస్, కొనమెల శ్రీనివాస్ ఆధ్వర్యంలో సోమవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ లోని బస్టాండ్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన రాజేంద్రనగర్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కార్తీక్ రెడ్డి పాల్గొని మాట్లాడారు. శంషాబాద్ ప్రాంతం 111 జీవో ఉండడం వల్ల అభివృద్ధికి నోచుకోలేదని, ఇప్పుడు జిహెచ్ఎంసిలో కలిపి శంషాబాద్ ను పూర్తిగా ఆగం చేశారన్నారు.



ఇప్పటికైనా శంషాబాద్లో ఇంటి నిర్మాణాలకు అనుమతులు ఇవ్వాలన్నారు. మరో పక్క శంషాబాద్ లో నూతనంగా నిర్మిస్తున్న ఇండ్లకు విద్యుత్ అధికారులు మీటర్లు ఇవ్వకుండా అభ్యంతరాలు వ్యక్తం చేయడం వల్ల శంషాబాద్ అభివృద్ధి పూర్తిగా కొంటుపడిందన్నారు. విద్యుత్ మీటర్లు ఇవ్వకపోవడం వల్ల శంషాబాద్ లో కొత్తగా ఇల్లు నిర్మాణం చేయాలంటే కూడా ఎన్నో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. దీనిపై రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నోరు విప్పాలన్నారు అభివృద్ధి కొరకు పార్టీలు మారుతున్న అని చెప్పుకునే ఎమ్మెల్యే ఈ విషయంలో ఎందుకు మాట్లాడారన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గాన్ని మూడు ముక్కలుగా మార్చే జిహెచ్ఎంసిలో విలీనం చేశారన్నారు. శంషాబాద్ జోన్ సాధించడంలో కూడా బిఆర్ఎస్ పార్టీ పోరాటాలు చేయడం వల్లే జోన్ సాధ్యమైందన్నారు. అంతర్జాతీయంగా శంషాబాద్ కు ఎంతో గుర్తింపు ఉందని సైబరాబాద్ లో ఉన్న శంషాబాద్ తో తీసుకువెళ్లి హైదరాబాద్లో కలపడం ఎంతవరకు సమంజసమన్నారు ఇవన్నీ జరుగుతున్న ఎమ్మెల్యే ఎందుకు నోరు మిరపరన్నారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి నూతనంగా నిర్మిస్తున్న ఇండ్లకు మీటర్లు మంజూరయ్యే విధంగా చూడాలని లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులూ మంచర్ల శ్రీనివాస్,కొనమొళ్ళ శ్రీనివాస్,దేవరాంపల్లి బుచ్చిరెడ్డి,కోలన్ ప్రదీప్ రెడ్డి,మంచర్ల మోహన్ రావు,చిన్నగండు రాజేందర్,రాచమళ్ళ జయసింహ శంకర్ రెడ్డి,బురుకుంట సతీష్ల,సాలివేంద్ర వెంకట్ రెడ్డి,చక్రధర్ రెడ్డి, పరమేశ్వరి నరేందర్, హన్మంత్ ముదిరాజ్,గుంటి చరణ్,రాచమళ్ళ రమేశ్,మురళి గౌడ్,పరంధాములు,పవిత్ర సాగర్,వీరాచారి,శేఖర్ యాదవ్,రమేష్ రాథోడ్,శ్రీకాంత్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు

# రేగడి దోస్వాడ, మక్తగూడ అసైండు భూమి రైతులకు శాశ్వత పట్టాలు ఇవ్వాలని కలెక్టర్ ను కోరడం జరిగింది

**(షాబాద్ ప్రజా జ్యోతి జనవరి 5)** సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మాజీ జడ్పిటిసి సభ్యులు పగడాల యాదయ్య ఈరోజు రేగడి దోస్వాడ, మక్తగూడ గ్రామాల సర్పంచులు పావని రమణారెడ్డి, మానస నారాయణరెడ్డి ల ఆధ్వర్యంలో రెండు గ్రామాల 102 సర్వే నెంబర్ విస్తీర్ణం 272 ఎకరాలకు ల్యాండ్ పూలింగ్ సంబంధించిన రైతులు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ గారిని కలిసి మా భూములను ప్రభుత్వం లాక్కోవద్దని కోరడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి మాజీ జెడ్పిటిసి సభ్యులు పగడాల యాదయ్య హాజరై మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా అసైన్ భూమి రైతులకు శాశ్వత పట్టాలిస్తామని హామీ ఇవ్వడం జరిగింది ఆ హామీ ప్రకారం అసైన్డ్ భూమి రైతులకు శాశ్వత పట్టాలివ్వాలని అంతేతప్ప ప్రభుత్వం దుర్మార్గంగా ఆలోచించి అసైన్డ్ భూములు లాక్కోవాలని చూస్తే రేగడి దోస్వాడ మరో లగచర్ల గా మారుతుందని అన్నారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు రేగడి దోస్వాడ భక్తగూడెం గ్రామాలలో 102 సర్వే నెంబర్లు ప్రతి చేనుకు బోర్లు ఉన్నాయని, సంవత్సరానికి రెండు పంటలు పండిస్తున్నారని పశుపోషణ ద్వారా సమాజానికి పాల ఉత్పత్తులు అందిస్తున్నారని అలాంటి భూములకు ప్రభుత్వం శాశ్వత పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం చేవెళ్ల డివిజన్ కార్యదర్శి అల్లి దేవేందర్, రేగడి దోస్వాడ, మక్తగూడ



గ్రామాల సర్పంచులు పావని రమణారెడ్డి, మానస నారాయణరెడ్డి మాజీ సర్పంచులు ఎలుకట్టే రాములు, శ్రీనివాస్ గౌడ్ మాజీ ఎంపిటిసి రామచంద్రయ్య, మాజీ ఉపసర్పంచ్ గుండాల శ్రీనివాస్ గ్రామస్తులు ఎలుకట్టే జంగయ్య, పలుగుట్ట జంగయ్య, కుంటోల్ల శేఖర్, జిల్లెల్ల రాజారత్నం, జంగల్ల రాజేష్ శంకర్ యాదవ్, సదానందం పలుగుట్ట రవి రెండు గ్రామాల రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

# కాంగ్రెస్ నాయకుడు వినయ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**- 115 మందికి పరీక్షలు, 100 మందికి కళ్ళద్దాల పంపిణీ**




**కూకట్ పల్లి, జనవరి 05 (ప్రజా జ్యోతి) :** కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన విభాగం నేత కుక్కల వినయ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బాబాజీ నేత్రాలయ వైద్యుల సహకారంతో ఫతేనగర్ గణేష్ టెంపుల్ వద్ద నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. కంటి సమస్యలతో బాధపడుతున్న ఫతేనగర్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు ఈ శిబిరం గొప్ప ఉపశమనాన్ని కలిగించింది. ఈ ఉచిత కంటి వైద్య శిబిరాన్ని కూకట్‌పల్లి నియోజకవర్గ ఇన్‌చార్జ్ బండి రమేష్, టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ఫతేనగర్‌తో పాటు చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలందరూ ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ శిబిరం ద్వారా ఆరోగ్య విద్య, అవగాహనకు కూడా వేదికగా నిలిచిందని ఆయన తెలిపారు. పాల్గొన్న వారికి సాధారణ కంటి వ్యాధులు, నివారణ చర్యలు, అలాగే క్రమం తప్పకుండా కంటి పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరంపై అవగాహన కల్పించబడిందన్నారు. కళ్లకు వెలుగు, జీవితానికి వెలుగు! ప్రజలందరి కంటి ఆరోగ్యాన్ని కాపాడాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశాం. ఇది అందరికీ ఒక వరంలాంటిదే," అని నిర్వాహకులు వినయ్ ముదిరాజ్ అన్నారు. ఫతేనగర్‌తో పాటు పరిసర ప్రాంతాల ప్రజలకు పెద్ద ఎత్తున కంటి వైద్య సేవలు అందించడం ఎంతో సంతోషకరమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బాబాజీ నేత్రాలయ వైద్యులు డా. సిద్ధార్థ్ రెడ్డి, డా. అనిల్ కుమార్ వారి సిబ్బంది హాజరై ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించారు. కంటి ఆరోగ్యానికి విటమిన్ 'ఏ' ప్రాముఖ్యతను కూడా వారు వివరించారు. ఈ శిబిరానికి మొత్తం సుమారు 220 మంది ప్రజలు హాజరయ్యారు. వీరిలో 115 మందికి ఉచిత కంటి పరీక్షలు నిర్వహించగా, అవసరమైన 100 మందికి డా. సత్యం శ్రీరంగం చేతుల మీదుగా ఉచితంగా కళ్ళద్దాలు పంపిణీ చేశారు.

# శ్రీవారి సన్నిధిలో ఎలుగంటి మధుసూదన్ రెడ్డి కుటుంబం



షాబాద్ జనవరి 5 (ప్రజాజ్యోతి)

సోమవారం రంగారెడ్డి జిల్లా గ్రంథలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి కుటుంబ సమేతంగా తిరుమల కు చేరుకొని ప్రత్యేక పూజలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు

# ఆకట్టుకున్న శ్రీకృష్ణ పారిజాతం ఒక దివ్య కూచిపూడి రూపకం

**-భారత్ వరల్డ్ రికార్డ్ వ్యవస్థాపకుడు లయన్ డాక్టర్ కే.వీ.రమణారావు**



**హైదరాబాద్, జనవరి 05 (ప్రజా జ్యోతి) :** శ్రీకృష్ణ పారిజాతం ఒక దివ్య కూచిపూడి నృత్య రూపకమని భారత్ వరల్డ్ రికార్డ్ వ్యవస్థాపకుడు లయన్ డాక్టర్ కే. వీ. రమణారావు అన్నారు. స్పందన నృత్య కేళి స్కూల్ ఆఫ్ డాన్స్ ఆధ్వర్యంలో భాగ్యనగరంలో దశావశాంతల నృత్య కేళి పేరిట రూపక ప్రదర్శన డాక్టర్ నమాని రవికుమార్ నిర్వహణలో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కే. వీ. రమణరావు పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణుడి లీలా వినోదాల సమాహారమే శ్రీకృష్ణ పారిజాతం అని, ఇంద్రుడు బహుకరించిన పారిజాత పుష్పం చుట్టూ తిరిగే కథ అని వివరించారు. భారతీయ శాస్త్రీయ నృత్య వైభవాన్ని, శ్రీకృష్ణుని దివ్య గాథను చాటిచెప్పే ప్రయత్నాన్ని అభినందించారు. సభకు ముందు కళాకారులు ప్రదర్శించిన నృత్య రూపక ప్రదర్శన ఆకట్టుకుంది. స్పందన నృత్యకేలి, మనస్పందన చారిటబుల్ ట్రస్టు వ్యవస్థాపకులు డాక్టర్ నామిని రవికుమార్ శ్రీకృష్ణుని లీలా గాథలు ఎంతో అద్భుతంగా చూపించారు. ఈ కార్యక్రమంలో గురువులు శ్రీకాంత్ గౌడ్, జక్క కృష్ణ, డాక్టర్ మీనాక్ష, మోహన కృష్ణ, అడ్ల సతీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అంజనేయ స్వామి ఆలయ అభివృద్ధికి ఉప్పల ట్రస్ట్ ద్వారా విరాళం




**తలకొండపల్లి జనవరి05 (ప్రజాజ్యోతి):** భక్తి భావంతోనే ప్రజలకు ముక్తి లభిస్తుందని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు డాక్టర్ ఉప్పల అఖిల్,డాక్టర్ అనిల్ లు పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని గడ్డమీది తాండ గ్రామ పంచాయతీలోని ఆర్లకుంట తండాలో అ అంజనేయ స్వామి ఆలయాన్ని పునర్నిర్మాణం లో భాగంగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పీటీసి ఉప్పల వెంకటేష్ తమ ట్రస్ట్ ద్వారా రూ. 45వేల రూపాయల చెక్కును ఆర్లకుంట సర్పంచ్ ఈశ్వర్ నాయక్‌కి విరాళంగా ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు డాక్టర్ ఉప్పల అఖిల్,డాక్టర్ అనిల్ ల ద్వారా సోమవారం చెక్కును అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భీమ్లాల్,దశరథ్ నాయక్,శ్రీరామ్,కిషోర్ నాయక్,రాజ్ నాయక్ బుచ్చిబాబు తదితరులు ఉన్నారు.

# కలెక్టరేట్ లో జన విజ్ఞాన వేదిక సైన్స్ క్యాలెండర్ ఆవిష్కరణ..

**- విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం అవసరం..**

**- మూఢనమ్మకాలు తొలగించాలంటే విజ్ఞానంపై అవగాహన అవసరం..**

**- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి.**



**మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 5 (ప్రజా జ్యోతి)** విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, తర్కబద్ధమైన ఆలోచన విధానం పెంపొందించడంలో జన విజ్ఞాన వేదిక లాంటి సంస్థల పాత్ర అత్యంత కీలకం అని మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ మను చౌదరి అన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో రూపొందించిన సైన్స్ క్యాలెండర్ ను సోమవారం కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ.. శాస్త్రీయ దృక్పథం లేని సమాజం ముందుకు సాగదు. అంధ విశ్వాసాలు, మూఢనమ్మకాలు తొలగించాలంటే విజ్ఞానంపై అవగాహన పెరగాలి అని స్పష్టం చేశారు. విజ్ఞానం పుస్తకాలకే పరిమితం కాకుండా ప్రజల రోజువారీ జీవితంలో భాగం కావాలని, ముఖ్యంగా విద్యార్థుల్లో ప్రశ్నించే తత్వం, తర్కబద్ధమైన ఆలోచన పెరిగితేనే సమాజంలో మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. సైన్స్ క్యాలెండర్‌లోని అంశాలు చిన్నారుల నుంచి పెద్దల వరకు అందరికీ విజ్ఞాన సందేశం ఇచ్చేలా ఉన్నాయి. ఇలాంటి ప్రయత్నాలు సమాజాన్ని చైతన్యవంతం చేస్తాయి అని కలెక్టర్ తెలిపారు. ప్రజల్లో శాస్త్రీయ చైతన్యం కోసం జన విజ్ఞాన వేదిక చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమని ప్రశంసించారు. ఈ సందర్భంగా జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ.. ప్రజల్లో శాస్త్రీయ దృక్పథన్ని పెంపొందించడమే జన విజ్ఞాన వేదిక ప్రధాన లక్ష్యం. అంధ విశ్వాసాలు, మూఢనమ్మకాలపై పోరాటానికి విజ్ఞానమే ఆయుధం అని అన్నారు. సైన్స్ క్యాలెండర్‌ను కేవలం తేదీల కోసం కాకుండా, ప్రతి రోజు ఒక విజ్ఞాన ఆలోచన, ఒక తర్కబద్ధమైన సందేశం ప్రజలకు చేరాలనే ఉద్దేశంతో రూపొందించామని తెలిపారు. పిల్లలు ప్రశ్నించాలి, ఆలోచించాలి. ప్రశ్నించని సమాజం ముందుకు సాగదని పేర్కొన్నారు. అందుకే విద్యార్థులు, యువతను కేంద్రంగా చేసుకొని కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక చెకుముకి ఎడిటర్ ఆనంద్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.శ్రీనివాస్, మేడ్చల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు తోట శ్రీనివాస్, ఎస్.బురాన్, సీనియర్ నాయకులు మల్లయ్య చారి, శంకర్, సిహెచ్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# వెల్జాల్ వేదాద్రికి... రూఅబశ్రీశ్రీ.10లక్షలు విరాళం

**- దేవాలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ అండగా ఉంటా**

**- దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలు**

**- ఐక్యత ట్రస్ట్ చైర్మన్ తెలంగాణ టాస్క్ సీ.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి.**





**తలకొండపల్లి జనవరి05 (ప్రజాజ్యోతి):** దేవాలయాలు ప్రశాంతతకు నిలయాలని భక్తి భావంతోనే ప్రజలకు సన్మార్గం లభిస్తుందని ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర సీ.ఓ.ఓ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో స్వయంభుగా గుట్ట పై వెలిసిన వేదాద్రి లక్ష్మనరసింహస్వామి ఆలయాన్ని ఆదివారం సాయంత్రం సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి దర్శించుకున్నారు. ఆలయంలో వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యుల ఆకాంక్ష మేరకు వేదాద్రి లక్ష్మనరసింహస్వామి ఆలయ అభివృద్ధికి రూ. 10 లక్షల రూపాయలు ఐక్యత ట్రస్టు ద్వారా విరాళం అందిస్తామని ఆయన హామీ ఇచ్చారు. మొదటి విడతగా రూ. 5లక్షల రూపాయలను వేదాద్రి ఆలయ కమిటీ సభ్యులకు చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో వేదపండితుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఈ సందర్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ.... ఆలయాల అభివృద్ధికి ఎల్లప్పుడూ ఐక్యత ట్రస్ట్ ద్వారా సహకారం ఉంటుందని ఆయన అన్నారు. ప్రాచీన దేవాలయాల అభివృద్ధి చేసుకోవడం మనందరి బాధ్యత అని అన్నారుఅబశ్రీశ్రీ. ఆలయాల అభివృద్ధి ద్వారా ఆధ్యాత్మికత పెరిగి ప్రజల్లో భక్తి భావం పెరిగి శాంతి సంధ్యావం వెల్లువిరుస్థాయనీ ఆయన పేర్కొన్న. ఈ కార్యక్రమంలో వేదాద్రి లక్ష్మ నరసింహస్వామి ఆలయ ధర్మకర్త శ్రీనివాసమూర్తి,మాజీ ఉపసర్పంచ్ అజీజ్,ఏఎంసి డైరెక్టర్ చెర్ల వెంకట్ రెడ్డి,మాజీ ఎంపిటీసి అంబాజీ,నాయకులు నరసింహ,అంజయ్య గౌడ్,మల్లేష్,వద్దే రాజు,రవి,ఐక్యత ట్రస్ట్ సభ్యులు చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ కార్యాలయంలో జిహెచ్ఎంసి అధికారులతో సమీక్ష సమావేశం

**- అడిషనల్ కమిషనర్ శ్రీజన ఐఏఎస్, జోన్స్ అడిషనల్ కమిషనర్ హేమంత్ బోరడ్**




**శేరిలింగంపల్లి,జనవరి 05 (ప్రజాజ్యోతి)**: శేరిలింగంపల్లి జోనల్ కార్యాలయంలో జరిగిన సమీక్ష సమావేశంలో గౌరవ అడిషనల్ కమిషనర్ జి. శ్రీజన ఐఏఎస్, (శేరిలింగంపల్లి, కుత్బుల్లాపూర్, కూకట్పల్లి) జోన్స్ అడిషనల్ కమిషనర్, హేమంత్ బోర?డే ఐఏఎస్ జోనల్ కమిషనర్ శేరిలింగంపల్లి,సూపరెంటెండింగ్ ఇంజనీర్,శంకర్,ప్రశాంతి,డిప్యూటీ కమిషనర్ శేరిలింగంపల్లి,శశిరేఖ మియాపూర్ సర్కిల్,కృష్ణ మోహన్ రెడ్డి,నర్సింగ్ సర్కిల్,ప్రదీప్ అమెన్పూర్ సర్కిల్,సురేష్ పటాన్చేరు సర్కిల్ ఉప కమిషనర్లు మరియు ఆల్ ఎగ్జిక్యూటీ ఇంజనీర్స్ ఉంది డిప్యూటీ డైరెక్టర్,వెటర్నరీ ఆఫీసర్ గేమ్స్ ఇన్స్పెక్టర్ మొదలైన అధికారులతో కలిసి శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు,చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కమిషనర్ జి. శ్రీజన ఐఏఎస్ మాట్లాడుతూ... అన్ని విభాగల అధికారులు సమన్వయంతో పనిచేయాలని,సమిష్టి కృషి తో శేరిలింగంపల్లి నియోజకవర్గం ను అన్ని రంగాలలో అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని శేరిలింగంపల్లి నియోజకవర్గంలో నెలకొన్న పలు సమస్యలు చేపట్టవలసిన పలు అభివృద్ధి పనుల పై చర్చించడం జరిగింది. పెండింగ్ లో ఉన్న పనులు త్వరితగతిన పూర్తయ్యేలా అధికారులకు ఆదేశాలు ఇచారు,అసంపూర్తిగా మిగిలిపోయిన పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడలని చెప్పడం జరిగింది. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా అన్ని రకాల మౌలిక వసతులు ఏర్పాటు కు కృషి చేయాలని జోనల్ కమిషనర్ హేమంత్ బోర?డే ఐఏఎస్ తెలియచేసారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# పి ఆర్ టి ఎస్ క్యాలెండర్ ఆవిష్కరించిన పి ఆర్ టి యు టి ఎస్ రంగరెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు సామల మహేందర్ రెడ్డి



**షాబాద్ జనవరి 5(ప్రజాజ్యోతి)** షాబాద్ మండల శాఖ 2026 క్యాలెండర్ను జడ్. పి. హెచ్. ఎస్ బాయ్స్ షాబాద్ లో ఆవిష్కరించిన పి ఆర్ టి యు టి ఎస్ రంగారెడ్డి జిల్లా శాఖ అధ్యక్షులు సామల మహేందర్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా హాజరై ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఉమ్మడి సర్వీస్ రూల్స్ సాధించి త్వరలో డిప్యూటీ డిఇ వో వరకు ప్రమోషన్లు ఇప్పించే బాధ్యత పిఆర్టియు సంఘాన్నిదని త్వరలో పెండింగ్ బిల్స్ ఇప్పిచ్చే విధంగా మరియు మంచి పి ఆర్ సి ని కూడా సాధించే విధంగా పి ఆర్ టి యు సంఘం ప్రయత్నిస్తుందని ప్రభుత్వ ఉద్యోగులకు పూర్తిస్థాయిలో పనిచేసే హెల్త్ కార్డ్స్ సాధిస్తామని టెట్ ఎగ్జామ్ పైన కూడా 2009 కన్నా ముందు నియామకం కబడ్డ ఉపాధ్యాయులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని టెట్ అర్హత నుండి మినహాయింపు ఇప్పించే బాధ్యతౄాఖ సంఘాన్నిదని తెలిపారు. అదేవిధంగా మోడల్ స్కూల్ కేజీబీవీ పాఠశాలలో పనిచేసే ఉపాధ్యాయుల సమస్యలను కూడా త్వరలో సాధిస్తామని తెలిపారు కార్యక్రమంలో పి ఆర్ టి యు టి ఎస్ షాబాద్ మండల్ శాఖ అధ్యక్షులు డేవిడ్ రెడ్డి గారు ప్రధాన కార్యదర్శి కృష్ణ గారు గౌరవ అధ్యక్షులు ఆంజనేయులు రాష్ట్ర బాధ్యులు సుశీల గారు వెంకటరమణ గారు ప్రవీణ్ రెడ్డి గారు శ్రీనివాస్ రెడ్డి గారు, జయరాజ్, జైపాల్ రెడ్డి, ఖాజా పాషా, అశోక్,మల్లేష్, గోవింద్, సింహాద్రి నాయుడు, లక్ష్మణ్, కృష్ణయ్య,రామచంద్రయ్య పాల్గొన్నారు

# నిజాంపేట్ డంపింగ్ యార్డ్ వద్ద ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ ఉ నూతన కమిటీ ఎన్నిక'



**కుత్బుల్లాపూర్ జనవరి 5(ప్రజా జ్యోతి)** జీహెచ్ఎంసీ నిజాంపేట్ సర్కిల్పరిధిలోని డంపింగ్ యార్డ్ వద్ద ఏఐటీయూసీ జెండా ఆవిష్కరణ ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి వి. శ్రీనివాస్ ఎగరడం వేయడం జరిగింది. అనంతరం నూతనంగా కమిటీ ఎన్నుకోవడం జరిగిరింది. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మేడ్చల్ జిల్లా కార్యదర్శి వి. శ్రీనివాస్, ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పాలభిందెల శ్రీనివాస్ మాట్లాడుతూ నిజాంపేట్ సర్కిల్ నూతన కమిటీ ఎన్నుకోవడం జరిగింది. అన్ని అన్నారు. ఏఐటీయూసీ 1920 లో ఏర్పాటు చేయడం జరిగింది. దానికి మొట్టమొదటి అధ్యక్షులుప్రముఖ స్వసాంత్ర సమరయోధులు లాలా లజపత్ రాయ్, ఆయనతో పాటు అనేక మంది సోషలిస్టు పార్టీ నేతలు కలిసి ఏఐటీయూసీ స్థాపించారు అన్ని దాదాపు 106 సంవత్సరాల చరిత్ర ఉంది అన్ని అన్నారు. భారత దేశ స్వాసంత్రం రాకముందు నుండి కార్మికుల కోసం పోరాటం చేసిన ఏకేక కార్మిక సంఘం ఏఐటీయూసీ అన్ని గుర్తు చేశారు. ప్రతి రోజు జెండా ఏ జెండా లేని అనేక మంది కార్మికుల పై దౌర్జన్యం చేస్తూ అన్నారు. కార్మికుల వద్ద దోపిడీ చేస్తున్నారు. అన్ని ఆది సరిఅయిన విదంగా కాదు అన్ని అన్నారు. కార్మికులకు ఎలాంటి ఇబ్బంది కలిగిన ఏఐటీయూసీ ఎర్ర జెండా ముందు ఉంటుంది అన్ని గుర్తు చేశారు. కనుక దోపిడీ దారులకు ఏఐటీయూసీ ఏచ్చరిక చేస్తుంది. అన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆశి. యాదయ్య,పొన్నకంటి. దస్తగిరి, ఆకుల రమేష్, చంద్రయ్య, నందు, మల్లేశం, శివ రెడ్డి, రవి,సురేష్, అశోక్ , లక్ష్మన్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ఉచితంగా స్టడీ మెటీరియల్

## - పంపిణీ చేసిన సుందరయ్య మెమోరియల్ ట్రస్ట్, ఆర్ కే వై





**శేరిలింగంపల్లి, జనవరి 05 (ప్రజాజ్యోతి):** సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఓ ఆర్ కే వై ఫౌండేషన్ ఆధ్వర్యంలో మియాపూర్ జెడ్పీ హెచ్ ప్రభుత్వ పాఠశాల,మక్త మహబూబ్ పేట్ జెడ్పీ హెచ్ పాఠశాలలో పదవ తరగతి చదివే విద్యార్థిని, విద్యార్థులకు ఉచితంగా ఆలే ఇన్ వన్ స్టడీ మెటీరియల్ పంపిణీ. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని, విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించి, మీ తల్లిదండ్రులకు , గురువులకు మంచి పేరు తీసుకురావాలి. ప్రతి విద్యార్థి ఉన్నత స్థాయిలో స్థిరపడేందుకు ,పేద విద్యార్థులకు సహాయం చేయడానికి మా ట్రస్ట్ ఎల్లప్పుడూ ముందంజ లో ఉంటుంది..... బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే, ఇంఛార్జి, ట్రస్ట్ సెక్రటరీ, ఫౌండేషన్ చైర్మన్ రవికుమార్ యాదవ్. పేద విద్యార్థులు బాగా చదువుకోవాలని లక్ష్యంతో గత కొన్ని సంవత్సరాలుగా సందయ్య మెమోరియల్ ట్రస్ట్ మరియు ఆర్. కే. వై ఫౌండేషన్ ఆధ్వర్యంలో శేర్లింగంపల్లి నియోజకవర్గం లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పదవ తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు నిపుణుమైన ఉపాధ్యాయుల సలహాలు సూచనలతో ప్రత్యేకంగా తయారు చేయించిన ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ ను ఉచితంగా మియాపూర్ జడ్. పి. హెచ్. హైస్కూల్, మక్తా మహబూద్ పేట్ ఎంపిపి పాఠశాలలో దాదాపు 200 మంది విద్యార్థిని,విద్యార్థులకు అందజేసిన బీజేపీ శేరిలింగంపల్లి అసెంబ్లీ కంటేస్టెడ్ ఎమ్మెల్యే,ఇంఛార్జి, ట్రస్ట్ సెక్రటరీ, ఫౌండేషన్ చైర్మన్ రవికుమార్ యాదవ్,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మా కుటుంబంలో అందరికీ విద్య అంటే చాలా ఇష్టమని, పేద విద్యార్థులకు ఎల్లప్పుడూ సహాయ సహకారాలు అందిస్తూనే ఉన్నామని తెలిపారు, మా నాన్నగారు మాజీ శాసన సభ్యులు బిక్షపతి యాదవ్ విద్యారంగంలో ప్రతి ఏటా ప్రభుత్వ పాఠశాలలో ఏదో ఒక కార్యక్రమం తీసుకొని విద్యార్థుల భవిష్యత్తు బాగుండాలని,వారు ఉన్నత చదువులు చదువుకుని సమాజానికి, వారి యొక్క కుటుంబానికి మంచి పేరు తీసుకొస్తారనే సదుద్దేశంతో ఎప్పుడూ ఆలోచిస్తూనే ఉంటారని, ఆయన వారసుడిగా కొన్ని సంవత్సరాల నుండి నేను ఉచితంగా పదవ తరగతి చదువుకునే విద్యార్థిని విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించడం జరుగుతుందని, ఈ స్టడీ మెటీరియల్ అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే రానున్న పరీక్షలను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేకంగా తయారు చేయించామని,విద్యార్థులు బాగా సద్వినియోగపరచుకుని 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని కోరారు,భవిష్యత్తులో కూడా మరెన్నో కార్యక్రమాలు తీసుకొని ట్రస్టు సేవలు అందిస్తామని తెలిపారు,ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే విద్యార్థిని విద్యార్థులు మంచి ప్రతిభ కనబరిచి ఆర్థికంగా వెనుకబడిన వారికి కూడా పై చదువుల కోసం మా ట్రస్టు ద్వారా ఆర్థిక సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు బాలి రెడ్డి ,శ్రీకాంత్,నాయకులు నాగేశ్వర్ గౌడ్,ఆకుల లక్ష్మణ్, మాణిక్ రావు, మనోహర్,రవి గౌడ్,గణేష్ ముదిరాజ్, రాజేష్ గౌడ్,పట్టాభిరామ్, పద్మ, రెడ్డెమ్మ,సురేష్ ,శ్రీనివాస్,విజయేందర్, శివరాజ్,రాము, శివారెడ్డి,భాషా శివ,పవన్, నాగులు, తదితరులు పాల్గొన్నారు.

# వేదాద్రి బ్రహ్మోత్సవాలకు ఏఎంసి చైర్మన్అబశ్రీ శ్రీకు ఆహ్వానం అందజేత



**తలకొండపల్లి జనవరి05 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గుట్టపై స్వయంభువుగా వెలిసిన శ్రీ లక్ష్మ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలు ఇ నెల 9,10,11తేదిలలో నిర్వహించనున్నట్లు ఆలయ ధర్మకర్త శ్రీనివాస మూర్తి పేర్కొన్నారు. వేదాద్రి లక్ష్మ నరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు హాజరు కావాలని కోరుతూ ఏఎంసీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీత నరసింహా ముదిరాజ్కు ఆలయ ధర్మకర్త శ్రీనివాసమూర్తి గ్రామస్థులతో కలిసి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రిక సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి ఆహ్వాన పత్రికను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ చర్ల వెంకటరెడ్డి,నాయకులు అశోక్ గుప్తా,మాజీ ఉప సర్పంచ్ లు బి. నర్సింలు,ఎం. ఏ. అజీజ్,మండల కాంగ్రెస్ మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎం. డి ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా వ్యాప్తంగా డివిజన్ కమిటీలను ఏర్పాటు చేయండి..

## - పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశం



**కాప్రా, జనవరి 5 (ప్రజాజ్యోతి)** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో సత్వరమే పార్టీ జిల్లా, డివిజన్ కమిటీలను ఏర్పాటు చేయాలని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశించారు. జీహెచ్ఎంసీ, మున్సిపల్ ఎన్నికల కంటే ముందే పార్టీని బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కమిటీల నిర్మాణం తోనే ఇది సాధ్యం అవుతుందన్నారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్, ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుముల పరమేశ్వర్ రెడ్డి, కూకట్పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ సోమవారం పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ జిల్లాలో పార్టీ నిర్మాణం, డివిజన్ స్థాయిలో కమిటీ ఏర్పాటు, ఇతర అంశాల గురించి చర్చించారు.

# ఆర్ టి ఐ రాష్ట్ర కన్వీనర్ అధికార ప్రతినిధిగా కణం గణేష్ గౌడ్ కు శుభాకాంక్షలు తెలిపిన మహేశ్వరం మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాదారం ఆంజనేయులు



**మహేశ్వరం, జనవరి 05,(ప్రజా జ్యోతి)** టిపిసిసి లీగల్ ఆర్ టి ఐ రాష్ట్ర కన్వీనర్ అధికార ప్రతినిధిగా కణం గణేష్ గౌడ్ నియామకం పట్లమహేశ్వరం మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాదారం ఆంజనేయులు సంతోషం వ్యక్తం చేశారు. ఆర్ టి ఐ రాష్ట్ర కన్వీనర్ అధికార ప్రతినిధిగా కణం గణేష్ గౌడ్ ఎన్నిక కావడం పట్ల ఆనందం సంతోషం వ్యక్తం చేస్తూ అందరూ ఆదరించే విధంగా పని చేయాలని అందరినీ కలుపుకొని పనిచేస్తూ అందరికీ ఆదర్శంగా నిలవాలని మాదారం ఆంజనేయులు ఆకాంక్షంచారు. ఆర్ టి ఐ రాష్ట్ర కన్వీనర్ అధికార ప్రతినిధిగా ఎన్నిక కావడం గొప్ప విషయం అని కష్టపడి పని చేస్తే గుర్తింపు వస్తుందని తెలియడానికి కణం గణేష్ గౌడ్ కారణం అని అన్నారు. కణం గణేష్ గౌడ్ కు మాదారం ఆంజనేయులు శుభాకాంక్షలు తెలిపారు.

# మిరియాల ప్రీతం చేతుల మీదగా భాగ్యమ్మకు ఆర్థిక సాయం



**శేరిలింగంపల్లి, జనవరి 05 (ప్రజాజ్యోతి):** చందానగర్‌కు చెందిన ఎలక్ట్రిషన్ సత్యనారాయణ ఇటీవల మృతి చెందడంతో ఆయన కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయింది. ఈ విషయమై ఆయన భార్య భాగ్యమ్మ సోమవారం మిరియాల ప్రీతంను చందానగర్ లో తన నివాసంలో కలిసి తన పరిస్థితిని వివరించారు. ఈ విషయం తెలుసుకున్న మిరియాల ప్రీతం మానవతా దృక్పథంతో స్పందిస్తూ, భాగ్యమ్మకు రూ. 20,000 ఆర్థిక సాయం అందజేశారు. అలాగే భవిష్యత్తులో ఎలాంటి అవసరం వచ్చినా తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని, అవసరమైతే ఒక్క ఫోన్ కాల్ చేస్తే వెంటనే స్పందిస్తానని భరోసా ఇచ్చారు. మిరియాల ప్రీతం అందించిన సహాయంతో భాగ్యమ్మ సంతోషం వ్యక్తం చేస్తూ ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. మిరియాల ప్రీతం చేసిన ఈ సహాయాన్ని స్థానికులు అభినందించారు. ఈ యొక్క కార్యక్రమంలో జగన్నాధ రావు, వెంకటేశ్వరరావు, త్రినాథ్, కృష్ణ, చలం, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల దాహార్తి తీర్చడంకై మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమి పూజ

### -సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ ఆశన్న



**తలకొండపల్లి జనవరి05 (ప్రజాజ్యోతి):** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని చీపునుంతల గ్రామపంచాయతీలో ప్రజల దాహార్తిని తీర్చడంకై గ్రామంలోని మూడవ వార్డులో మినీ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి సోమవారం గ్రామ సర్పంచ్ గుజ్జుల లక్ష్మమ్మ ఆశన్న మరియు ఉపసర్పంచ్ గుమ్మడి రాజుతో కలసి భూమి పూజ చేయడం జరిగింది. గ్రామంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురుపడకుండా గ్రామస్తుల సహకారంతో ముందుకు సాగుదామనీ గ్రామ అభివృద్ధికి దాతల సహాయ,సహకారాలు ఉండాలని సర్పంచ్ లక్ష్మమ్మాశన్న కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వంకూరి శ్రీరామ్,అల్వాల్ రెడ్డి,చినుకుంట్ల రాజు,మేడముని రాజు,శారద, అంజమ్మ మరియు సెక్రటరీ యాదగిరి,కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు గుజ్జుల మహేష్,గ్రామ నాయకులు వెంకట్ రాజు రెడ్డి,రామచంద్ర రెడ్డి. చెన్నకేశవులు,నరసింహ, స్వామి,యాదమ్మ,శివ ల,సాయినాథ్,అలివేలు,చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాదాపూర్ శిల్పారామములో సాంస్కృతిక కార్యక్రమాలు



**శేరిలింగంపల్లి,జనవరి 05 (ప్రజాజ్యోతి):** శిల్పారామం మాదాపూర్ లో నిర్వహిస్తున్న అల్ ఇండియా క్రాఫ్ట్స్ మేళ సోమవారం తో ముగిసింది. సందర్శకులు అధిక సంఖ్య లో పాల్గొని జయప్రదం చేసారు. సోమవారం సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా దుర్గేష్ నందిని శిష్య బృందం గణపతిని సేవింపరారే,బంటురీతి కొలువు,దశావతార శబ్దం,రారా రఘువీరా,గోవర్ధన అంశాలను సాహితి, హెష్ణ, ఈషా,మానస, స్వాతి, జయ, సద్విక, వకుళ,హాస్య, దివ్య, పవిత్ర, శాన్వి,పవిత్ర, కనిష్క మొదలైనవారు ప్రదర్శించి మెప్పించారు. సౌత్ జోన్ కల్చరల్ సెంటర్ తంజావూర్ పంపించిన జానపద నృత్య ప్రదర్శన కరాగం, కావడి నృత్యాలు అలరించాయి.

# గ్రామ పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

### -సుల్తాన్ పల్లి సర్పంచ్ ఎల్లని ప్రభాకర్ గౌడ్
### - పిజెటిఎయు విద్యార్థుల ఆధ్వర్యంలో సుల్తాన్ పల్లిలో స్వచ్ఛభారత్
### - పాల్గొన్న సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు,పిజెటిఎయు విద్యార్థులు







**రాజేంద్రనగర్, జనవరి 05 (ప్రజా జ్యోతి)** గ్రామం పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని సుల్తాన్ పల్లి గ్రామ సర్పంచ్ ఎల్లని ప్రభాకర్ గౌడ్ అన్నారు. పిజెటిఎయు విద్యార్థుల ఆధ్వర్యంలో రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం సుల్తాన్ పల్లి గ్రామంలో రెండు నెలల పాటు గ్రామంలో అభివృద్ధి, పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన కార్యక్రమానికి సుల్తాన్ పల్లి గ్రామ సర్పంచ్ ఎలుగని ప్రభాకర్ గౌడ్ పాల్గొని విద్యార్థులతో కలిసి గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా రోడ్లు ఉడ్చి, చెత్తను తొలగించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో పారిశుద్ధ్యనికి అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరుగుతుందన్నారు ప్రతి ఒక్కరు ఇళ్లలోని చెత్తను గ్రామపంచాయతీ నుంచి వచ్చిన చెత్త బండిలో మాత్రమే వేయాలన్నారు. ఎవరు చెత్తను రోడ్ల పైన వేయకూడదని, ఒకవేళ రోడ్ల పైన, బహిరంగ ప్రదేశంలో చెత్త వేయడం కాల్చడం నిషేధమన్నారు గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం విద్యార్థులు రెండు నెలల పాటు మన సుల్తాన్ పల్లి గ్రామంలోనే ఉంటూ గ్రామ లో పరిశుభ్రత, మరియు వ్యవసాయం పై కూడా విద్యార్థులు గ్రామస్తులకు,రైతులుకు అవగాహన కల్పిస్తారన్నారు. వారికి ప్రతి ఒక్కరం సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సుల్తాన్ పల్లి గ్రామ ఉపసర్పంచ్ దండు శివకుమార్, వార్డు సభ్యులు ఎలుగని రాజు గౌడ్, నర్సింగ్ ముదిరాజ్, బ్యాగరి జగన్, సిద్దయ్య, బండ్లగూడ శివకుమార్, గ్రామపంచాయతీ కార్యదర్శి ప్రదీప్, కారోబర్ బాలరాజు, సాయి,జనార్ధన్, మల్లికార్జున్,వాటర్ మేన్ కుమార్, పిజెటిఎయు విద్యార్థులు పూజిత,సానియా, శ్వేతా, శాంతి, అతుల్య, నవ్య, కీర్తన, ప్రవీణ్, విజయ్, అంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కొమిరిశెట్టి ఫౌండేషన్

### - ముత్యాల ముగ్గుల పోటీలు నిర్వహించిన కొమ్మిరి శెట్టి సాయిబాబా, తాడిబోయిన రామస్వామి



**శేరిలింగంపల్లి,జనవరి 05 (ప్రజాజ్యోతి):** మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ,తృతీయ, 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా ఆదివారం విభావరి టవర్స్ , బీహెచ్ఈఎల్, ఎంఐజి కాలనీ జనని మహిళామండలి,సింధుఆదర్శ్ మహిళామండలి,చందానగర్ లోగల వెంకటాద్రి కాలనీ,మియాపూర్ లోగల న్యూ కాలనీ,ఎంఎ, నగర్ మొదలగు కాలనీ లలో మహళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా,ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ... పరిశుభ్రత, ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు. ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరంకూడా మన ప్రాచీన సంస్కృతి,సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము అని అన్నారు. ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపుపిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటిలోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీరక భంగిమలలో పనిచేయవలసి ఉంటుంది. ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గర్భకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు అని అన్నారు. ఈ పోటీలలో శ్రీమతి వాణిసాంబశివరావు, ఉమాచంద్రశేఖర్ విజేతలను ఎంపిక చేశారు. ఈ పోటీలలో 40 ం 25 ం 20 ం30ం20ం15 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వేల్ఫేయిర్ అసోసియోషన్ నాయకులు బి ఎన్ రెడ్డి , రాజేష్ , శ్రీనివాస్ వివిధ కాలనీలలోని మహిళా నాయకురాళ్ళు శ్రీమంతులు వరలక్ష్మ,వాణి , కుమారి , రాణి యాదవ్ , నాగమణి,లక్ష్మ, ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు అమ్మయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# సి ఎస్ బి బ్యాంకు నూతన శాఖ ప్రారంభం

### జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



**బోయిన్‌పల్లి, జనవరి 5 (ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ ఈస్ట్ మారేడుపల్లి లో సి ఎస్ బి బ్యాంక్ నూతన శాఖను బ్యాంకు యాజమాన్యం సోమవారం ప్రారంభించింది. బ్యాంకు యాజమాన్యం ఆహ్వానం మేరకు కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ముఖ్య అతిథిగా హాజరై సోమవారం జ్యోతి ప్రజ్వలనతో నూతన శాఖను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీగణేష్ బ్యాంకు యాజమాన్యానికి, సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. కష్టమర్లకు నాణ్యమైన సేవలతో పాటు అవసరమైన ఆర్థిక తోడ్పాటు అందించి వారి అభివృద్ధిలో భాగస్వాములుగా నిలవాలని సూచించారు. బ్యాంకింగ్ సేవలు ప్రజలకు మరింత చేరువ కావడంతో స్థానిక వ్యాపారులు, ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు జోనల్ హెడ్ రవి, క్లస్టర్ హెడ్ శ్రీనివాస్, మేనేజర్లు జ్యోత్స్న, శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ సెగ.. చైర్మన్ పీఠం ఎవరికి

## బీసీ మహిళకేనా....? జనరల్ కేటగిరీనా....?

**- మున్సిపాలిటీలో ఎన్నికల నగారా మోగకముందే రాజకీయ వాతావరణం వేడెక్కింది.**






**శామీర్ పేట్, జనవరి 05, (ప్రజాజ్యోతి)** మూడుచింతలపల్లి మున్సిపాలిటీలో ఎన్నికల నగారా మోగకముందే రాజకీయ వాతావరణం వేడెక్కింది. ఎటు చూసినా రిజర్వేషన్ల అంశమే ప్రధాన చర్చనీయాంశంగా మారింది. వార్డుల వారీగా రిజర్వేషన్లు ఎలా ఉండబోతున్నాయి.....? తమకు అవకాశం దక్కుతుందా లేదా...? అన్న ఉత్కంఠ అభ్యర్థుల్లో కనిపిస్తుంది. ఇప్పటికే ప్రధాన పార్టీలన్నీ రంగంలోకి దిగి కసరత్తు ముమ్మరం చేశాయి. మున్సిపాలిటీలో మొత్తం 24 వార్డులు ఉండగా, ఈసారి చైర్మన్ పీఠంతో పాటు వార్డు వారి రిజర్వేషన్లలో ఏ ఏ రిజర్వేషన్ లు వస్తాయోననీ ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా మూడుచింతలపల్లి మున్సిపాలిటీ చైర్మన్ పదవి బీసీ మహిళకే దక్కుతుందని.. ఓ వర్గం, లేదు ఎస్సీ లేదా జనరల్ కోటాలోకి వచ్చే ఛాన్స్ ఉందని మరో వర్గం చర్చించుకుంటున్నారు. రిజర్వేషన్ల ప్రకటనకు, నామినేషన్ల స్వీకరణ మధ్య కేవలం కొద్ది రోజుల వ్యవధి ఉండే అవకాశం ఉండటంతో ఆశావహులు ఆందోళన చెందుతున్నారు. ఒకవేళ ఆఖరి నిమిషంలో రిజర్వేషన్ తారుమారైతే తమ రాజకీయ భవిష్యత్తు ఏంటన్నది వారి ప్రశ్న.

**రిజర్వేషన్లు ఎలా ఉన్నా సిద్ధంగా ఉండాలని భావిస్తున్న పార్టీలు.**

ప్రతి వార్డుకు కులాల వారీగా అభ్యర్థుల జాబితాను సిద్ధం చేసుకుంటున్నాయి. బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే అభ్యర్థుల ఎంపికపై ఒక స్పష్టతతో ఉన్నట్లు సమాచారం. బయటకు వెల్లడించకపోయినా, పాత కేడర్ తో పాటు బలమైన అభ్యర్థులను లైన్లో పెట్టినట్లు విశ్వసనీయమైన సమాచారం. అధికార కాంగ్రెస్ పార్టీలో టిక్కెట్ల కోసం పోటీ తీవ్రంగా ఉంది. ప్రతి వార్డులో ఇద్దరు నుంచీ ముగ్గురు కీలక నేతలు రేసులో ఉన్నారు. బీజేపీ కూడా అదే స్థాయిలో అభ్యర్థులను ఎంపిక చేసే పనిలో నిమగ్నమైనట్లు సమాచారం.


**పార్టీ మార్పుల భయం.. బుజ్జగింపుల పర్వం..**

ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల్లో ఆశావహులు ఎక్కువ కావడంతో టికెట్ దక్కని వారు మరో పార్టీల వైపు చూసే అవకాశం ఉంది. అసంతృప్త నేతలను చేర్చుకుని బలం పెంచుకోవాలని ప్రత్యర్థి పార్టీలు కూడా వ్యూహాలు రచిస్తున్నాయి. దీంతో తమ పార్టీ నేతలు చేజారిపోకుండా చూసుకోవడం నాయకత్వానికి సవాలుగా మారింది. మూడుచింతల పల్లి మున్సిపల్ కమిషనర్ పవన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఎన్నికల ప్రక్రియ వేగంగా సాగుతోందన్నారు. జనవరి 10న తుది ఓటర్ల జాబితా విడుదల కానున్న నేపథ్యంలో జనవరి 11, 12 తేదీల్లో వార్డుల వారీగా రిజర్వేషన్ల ప్రకటన వచ్చే అవకాశం ఉందన్నారు. తక్కువ సమయంలోనే ఎన్నికల ప్రక్రియ ముగియనుండటంతో మూడుచింతలపల్లి మున్సిపాలిటీలో రాజకీయ సమీకరణాలు గంట గంటకూ మారుతున్నాయి. ఓటర్ల తీర్పు ఎటువైపు ఉంటుందో చూడాలి మరి.

# శభాష్ పోలీస్

**- హోర్డింగ్‌లో చిక్కుకున్న పక్షని కాపాడిన బోయినపల్లి ట్రాఫిక్ పోలీసులు**

**- పక్షని కాపాడిన హోం గార్డులను ఏసీపీ కార్యాలయంలో సత్కరిస్తున్న ట్రాఫిక్ అధికారులు.**






**బోయినపల్లి, జనవరి 5 (ప్రజా జ్యోతి):** ట్రాఫిక్ నియంత్రణకే పరిమితమయ్యేది కాదు పోలీస్ విధి అని మరోసారి నిరూపించారు బోయినపల్లి ట్రాఫిక్ పోలీసులు. జాతీయ పక్ష దినోత్సవం సందర్భంగా బోయినపల్లి ఎక్స్‌రోడ్స్ వద్ద ఉన్న ఒక ప్రకటన హోర్డింగ్‌పై గాలిపటం మాంజా దారంలో చిక్కుకుని ప్రాణాపాయ స్థితిలో ఉన్న ఒక పావురాన్ని ట్రాఫిక్ పోలీసులు సాహసోపేతంగా కాపాడారు. హోర్డింగ్‌పై పక్ష చిక్కుకున్నట్టు గమనించిన హోం గార్డ్ ఎస్. గోపాల్ చలించిపోయి వెంటనే హోర్డింగ్‌పైకి ఎక్కి పక్షని సురక్షతంగా విడిపించారు. మరో హోం గార్డ్ మి.డి. అఫ్సర్ కింద నుంచి అవసరమైన సహకారం అందిస్తూ పక్షని జాగ్రత్తగా క్రిందకు తీసుకువచ్చారు. అనంతరం పావురం రెక్కలు, మెడకు చుట్టుకున్న చైనా మాంజాను తొలగించి ప్రాథమిక చికిత్స అందించారు. పూర్తిగా కోలుకున్న అనంతరం ఆ పక్షని స్వేచ్ఛగా వదిలిపెట్టారు. ఈ మొత్తం రక్షణ చర్యల సమయంలో ట్రాఫిక్‌కు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీసులు చర్యలు తీసుకోవడం గమనార్హం. ఈ ఘటనను చూసిన వాహనదారులు తమ మొబైల్ కెమెరాల్లో దృశ్యాలను బంధించి సోషల్ మీడియాలో పోస్ట్ చేయడంతో వీడియో నెట్టింట వేగంగా వైరల్‌గా మారింది. ట్రాఫిక్ పోలీసుల మానవీయతకు నెటిజన్లు ప్రశంసలు కురిపిస్తున్నారు. ఈ ప్రశంసనీయమైన సేవలను గుర్తించి ఏసీపీ శంకర్ రాజు, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జి. జనకి రాములు ఏసీపీ కార్యాలయంలో హోం గార్డులను సత్కరించి అభినందించారు. ఇలాంటి సేవలను మరింత ప్రోత్సహించేందుకు సంబంధిత హోం గార్డుల పేర్లను రివార్డ్ రోల్ కోసం ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు తెలిపారు.

# నిరంతర సాధన తోనే విజయతీరాలకు చేరుకోగలుగుతాం

**- కోచ్ రిటైర్డ్ క్రీడా నిపుణులు అనుముల దేవేందర్**



**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 05 (ప్రజాజ్యోతి)** శ్రీ చైతన్య స్కూల్ సంస్థల ఫౌండర్ డాక్టర్ బి.ఎస్.రావు జ్ఞాపకార్థం దిల్సుఖ్నగర్ జోన్ లో జోనల్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ (2025)ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ హ్యాండ్ బాల్ క్రీడాకారుడు, కోచ్, రిటైర్డ్ క్రీడా నిపుణులు అనుముల దేవేందర్ విచ్చేసి ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా అనుముల దేవేందర్ మాట్లాడుతూ విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పడతాయని, ప్రతిభ గల క్రీడాకారులు నిరంతర సాధన తో రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలని ఆయన ఆకాంక్షంచారు. అనంతరం జోనల్ స్పోర్ట్స్ మీట్లో దిల్సుఖ్నగర్ జోన్ ఏజీఎం ఎం. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు శరీరానికి మంచి వ్యాయామాన్ని కలిగించడంతో పాటు మనసుకు మానసిక ప్రశాంతత తో పాటుగా క్రమశిక్షణ నాయకత్వ లక్షణాలను ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంతో పాలుపంచుకొని తమ అత్యద్భుత ప్రతిభను ప్రదర్శించారు. అథ్లెటిక్స్,టీం గేమ్స్, సహా పలు క్రీడా పోటీలు నిర్వహించగా ప్రేక్షకులు, ఉపాధ్యాయులు క్రీడాకారులను ప్రోత్సహిస్తూ అభినందనలు వెల్లువెత్తాయి. అనంతరం పోటీల్లో గెలుపొందిన విజేతలకు ముఖ్య ముఖ్య అతిథి అనుముల దేవేందర్ చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఒక మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన శ్రీ చైతన్య స్కూల్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో నూతన ఉత్తేజం వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో దిల్సుఖ్నగర్ జోన్ రీజినల్ ఇంచార్జ్ ఎన్ రవీందర్ రెడ్డి, రవితేజ, దిల్సుఖ్నగర్ జోన్ ప్రిన్సిపాల్, అకాడమిక్ డీన్స్, ఓరియంటేషన్ ఇన్చార్జులు,కోఆర్డినేటర్లు, వైస్ ప్రిన్సిపాల్, ఏవోస్, జోనల్ పీఈటీలు, పీఈటీలు, అధ్యాపకులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ బండి రమేష్**



**బోయిన్‌పల్లి, జనవరి 5 (ప్రజా జ్యోతి):** సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరూ తమవంతుగా స్థానిక సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జీ బండి రమేష్ అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గ పరిధిలోని హస్మత్‌పేట్ 264వ డివిజన్‌లో ఉన్న మదర్సాలో ఆదివారం రాత్రి హాఫీజే ఖురానా సర్టిఫిట్ల ప్రదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బండి రమేష్, నిర్వాహకులను అలాగే సర్టిఫిట్లు పొందిన అభ్యర్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విద్యతో పాటు సమాజ సేవ కూడా ఎంతో ముఖ్యమని, సర్టిఫిట్లు పొందిన ప్రతి ఒక్కరూ సమాజంలో ఎదురవుతున్న వివిధ సమస్యల పరిష్కారానికి ముందుకు రావాలని సూచించారు. ప్రజల సమస్యలపై స్పందిస్తూ, సేవా భావంతో పనిచేసినప్పుడే సమాజంలో సానుకూల మార్పు సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, టీపీసీసీ కార్యదర్శి దండుగుల యాదగిరి, ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్ అధ్యక్షుడు మల్లికార్జున్ యాదవ్, అంబేద్కర్ కూరగాయల మార్కెట్ పాలక మండలి సభ్యులు అస్లాం సోఫీ, కాంగ్రెస్ నాయకులు షహిన్ష, అశోక్, అక్తర్, అలాగే మైనార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రామ్ చరణ్ టవర్స్ ఫ్లోరింగ్ పనులకు కార్పొరేటర్ ఆర్థిక సహాయం

### - అపార్ట్మెంట్ వాసుల అభ్యర్థనకు స్పందించిన ముద్దం నరసింహ యాదవ్



**బోయిన్‌పల్లి, జనవరి 5 (ప్రజా జ్యోతి):** ఓల్డ్ బోయినపల్లి 119 డివిజన్ పరిధిలోని శాంతినికేతన్ కాలనీ, రామ్ చరణ్ టవర్స్ అపార్ట్మెంట్‌లో గ్రౌండ్ ఫ్లోర్ ఫ్లోరింగ్ పనులకు సుమారు రూ. 7 లక్షల వ్యయం అవుతుందని అపార్ట్మెంట్ వాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకువచ్చారు. అపార్ట్మెంట్ వాసుల విజ్ఞప్తికి స్పందించిన ఓల్డ్ బోయినపల్లి 119 డివిజన్ కార్పొరేటర్ ముద్దం నరసింహ యాదవ్ తన వంతుగా రూ. 75,000/- ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో అపార్ట్మెంట్ కమిటీ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా అపార్ట్మెంట్ వాసులు కార్పొరేటర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ ముందుండి సహకరిస్తున్నందుకు ఆయనను అభినందించారు. ఈ కార్యక్రమంలో అపార్ట్మెంట్ అధ్యక్షులు రామ్మోహన్‌రావు, రజనీకాంత్, కృష్ణమూర్తి, తిరుపతి రెడ్డి, రాజమౌళి, వేణుగోపాల్, నరేష్, అనిల్ రావు, గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.

## తలకొండపల్లిలో తాలూకా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం

### - టోర్నమెంట్‌ను ప్రారంభించిన సర్పంచ్ కట్టిల శేఖర్ యాదవ్:



**తలకొండపల్లి జనవరి 05 (ప్రజాజ్యోతి):** తలకొండపల్లి మండల కేంద్రములో ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తలకొండపల్లి మాజీ జెడ్పీటీసి ఉప్పల వెంకటేష్ జన్మదినం పురస్కరించుకొని తాలూకా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను నిర్వహించడం జరుగుతుంది. ఈఅబశ్రీశ్రీ క్రికెట్ టోర్నమెంట్అబశ్రీశ్రీకు ముఖ్య అతిథులుగా తలకొండపల్లి గ్రామ సర్పంచ్ కట్టిల శేఖర్ యాదవ్ సోమవారం హాజరై తలకొండపల్లి ప్రీమియర్ లీగ్-4 క్రికెట్ టోర్నమెంట్‌నుఅబశ్రీశ్రీ టాస్ వేసి నాయకులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సభ్యులు,నాయకులు,క్రీడాకారులు,గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు వైద్య సేవలకు ప్రాముఖ్యత

### - మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్




**సికింద్రాబాద్ / బోయిన్‌పల్లి, జనవరి 5 (ప్రజా జ్యోతి):** నిరుపేదలకు వైద్య సేవలకు అధిక ప్రాముఖ్యత కల్పిస్తూ, విద్యాఉవైద్య రంగాలను పేదలకు మరింత చేరువలో ఉంచుతామని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన 20 మంది లబ్ధిదారులకు సువ వారు రూ. 9 లక్షల విలువ చేసే ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను సోమవారం సితఫల మండీలోని తన ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కార్పొరేటర్లు, అధికారులు, ప్రజాప్రతినిధులతో కలిసి ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పద్మారావు గౌడ్ మాట్లాడుతూ, పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో తాము ఎల్లప్పుడూ ముందంటామని తెలిపారు. సికింద్రాబాద్ నియోజకవర్గ ప్రజలు తమ సమ స్యల పరిష్కారానికి సితఫలమండీలోని తమ క్యాంపు కార్యాలయాన్ని నేరుగా సంప్రదిం చాలని సూచించారు. ప్రభుత్వ పథకాలు పొందేందుకు దళారులను ఆశ్రయించవద్దని, ఎవరికీ డబ్బులు చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు కంది శైలజ, సామల హేమ, రాసూరి సునీత తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మరక్షణకు ప్రతి ఒక్కరూ కరాటే నేర్చుకోవాలి

### - జాతీయస్థాయి కరాటే పోటీల్లో బోయిన్‌పల్లి విద్యార్థుల ప్రతిభ

### - మాస్టర్స్ డి.సురేందర్, సుబ్బు, డి.వంశీ లను అభినందించిన సినీ హీరో ఇంద్రసేన




**బోయిన్‌పల్లి, జనవరి 5 (ప్రజా జ్యోతి):** కరాటే నేర్చుకోవడం ద్వారా ఆత్మరక్షణతో పాటు మానసికంగా ఆరోగ్యంగా, ధృఢంగా ఉండవచ్చని సినీ హీరో ఇంద్రసేన అన్నారు. ఇటీవల ఎల్బీ స్టేడియంలో విక్టరీ షోటోఖాన్ కరాటే అసోసియేషన్ డో ఇండియా ఆధ్వర్యంలో నిర్వహించిన 30వ జాతీయస్థాయి కరాటే పోటీల్లో దేశవ్యాప్తంగా 1500 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పోటీల్లో బోయిన్‌పల్లిలోని అంజయ్య నగర్‌కు చెందిన సుబ్బు షోటోఖాన్ కరాటే అకాడమీ విద్యార్థులు లోహిత్, సంజయ్, విక్షత్, నిహారిక, గౌతమ్, మోహిత్, హానీ, కుశాల్ భూషణ్, అక్షత్, సంకల్, పార్ధు, శశి తదితరులు గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించి విశేష ప్రతిభ కనబరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సినీ హీరో ఇంద్రసేన విజేత విద్యార్థులకు మెడల్స్ అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా కరాటే నేర్చుకోవాలని, ముఖ్యంగా మహిళలు ఆత్మరక్షణ కోసం కరాటే విద్యను అవలంబించాల్సిన అవసరం ఎంతగానో ఉందని తెలిపారు. సమాజంలో జరుగుతున్న మహిళలపై దాడులు, వేధింపుల నేపథ్యంలో కరాటే ఎంతో ఉపయోగకరమని విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా మాస్టర్స్ డి. సురేందర్, సుబ్బు, డి. వంశీ మాట్లాడుతూ విద్యార్థులు నిరంతర సాధన, క్రమశిక్షణతో ఈ విజయాలు సాధించారని తెలిపారు. జాతీయస్థాయిలో పతకాలు సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో అంతర్జాతీయ స్థాయిలో కూడా పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రేజుకి షోటోఖాన్ కరాటే ఇండియా చీఫ్ మాస్టర్ నగేష్, నవీన్, బుర్రని శ్రీకాంత్, మామునూరు ప్రవీణ్, స్టిక్కర్స్ ఫౌండర్ అండ్ డైరెక్టర్ మాస్టర్ నాగరాజ్, నరసింహ, బబ్బి సిద్ధార్థ్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# వనస్థలిపురం డివిజన్ లోని సమస్యలు పరిష్కరించండి

### - రాగుల వెంకటేశ్వర్ రెడ్డి




**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సప్లై అండ్ సీవరేజ్ బోర్డు హెచ్ ఎం డబ్ల్యు ఎస్ ఎస్ బి ఓ ఎం డి ఎం డివిజన్ తొమ్మిదవ జనరల్ మేనేజర్:మహేందర్ కలిసి ఈ సమావేశంలో వనస్థలిపురం డివిజన్ పరిధిలోని పలు కాలనీలకు చెందిన ప్రజాప్రతినిధులు, కాలనీ అధ్యక్షులు పాల్గొని తమ తమ కాలనీల్లో ఉన్న తాగునీరు, డ్రైనేజీ, సీవరేజ్‌కు సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. కార్పొరేటర్ కాలనీ వారీగా ఎదురవుతున్న నీటి కొరత, డ్రైనేజీ ఓవర్‌ఫ్లో, సీవరేజ్ లైన్ల సమస్యలు తదితర అంశాలను సమగ్రంగా వివరించారు. దీనిపై జనరల్ మేనేజర్ సానుకూలంగా స్పందిస్తూ, సంబంధిత అధికారులతో సమన్వయం చేసి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు త్వరితగతిన చేపడతామని హామీ ఇచ్చారు. ప్రజల సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీస్కుల్లి పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్న వనస్థలిపురం డివిజన్ కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి అభినందనీయం. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ కాలనీ అధ్యక్షులు హరిధర్ రెడ్డి హస్తినాపూర్ ఈస్ట్ అధ్యక్షులు కుంచారపు భూపతి రెడ్డి ఆర్టీసీ కాలనీ అధ్యక్షులు రౌత్ ముకుంద్ రాజ్ శక్తి నగర్ అధ్యక్షులు అజయ్ అభ్యుదయ నగర్ కాలనీ అధ్యక్షులు గంగి రెడ్డి ఈస్ట్ కాలనీ అధ్యక్షులు శ్రీ తల్లా సతీష్ గౌడ్ మరియు సబ్ డివిజన్ డిప్యూటీ జనరల్ మేనేజర్:రాజ్ గోపాల్ ఎన్‌జీఓ కాలనీ సెక్షన్ మేనేజర్: పి. భావ్య వనస్థలీపురం సెక్షన్ మేనేజర్:సాయి శ్రీనివాస్ పాల్గొన్నారు.

# కంటోన్మెంట్ ను జిహెచ్‌ఎంసి లో విలీనం చేయాలి

### - అసెంబ్లీలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ డిమాండ్

**హైదరాబాద్/ బోయిన్ పల్లి, జనవరి 5 (ప్రజా జ్యోతి):** కంటోన్మెంట్ బోర్డును తక్షణమే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జిహెచ్‌ఎం)లో విలీనం చేయాలని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ సోమవారం అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరారు. నియోజకవర్గ సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడిన ఆయన, కంటోన్మెంట్ ప్రాంతం అనేక సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోకుండా వెనుకబడి ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. కంటోన్మెంట్ బోర్డు కేంద్ర ప్రభుత్వ ఆధీనంలో ఉండటంతో కేంద్రం నుంచి సరైన నిధులు అందక నియోజకవర్గ అభివృద్ధి తీవ్రంగా ప్రభావితమైందన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం 20 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లను జిహెచ్‌ఎంసిలో విలీనం చేసిన విధంగానే, నగరం మధ్యలో ఉన్న కంటోన్మెంట్ బోర్డును కూడా జిహెచ్‌ఎంసి లో విలీనం చేయాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి కేంద్ర ప్రభుత్వంతో చర్చించి కంటోన్మెంట్ బోర్డును జిహెచ్‌ఎంసి లో విలీనం చేయించగలిగితే, నియోజకవర్గ ప్రజలు ముఖ్యమంత్రికి ఋణపడి ఉంటారని అన్నారు. నిధుల కొరత కారణంగా త్రాగునీరు, పారిశుద్ధ్యం, రోడ్లు, సీవరేజ్ వంటి మౌలిక సదుపాయాల పనులు చేపట్టలేని దుస్థితిలో బోర్డు ఉందని వివరించారు. కేంద్ర ప్రభుత్వం సర్వీస్ ఛార్జీలను కూడా చెల్లించకపోవడంతో ఉద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన టిపిటి ఛార్జీలను తక్షణమే విడుదల చేస్తే నియోజకవర్గ అభివృద్ధికి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. 2020 నుంచి కంటోన్మెంట్ బోర్డుకు ఎన్నికలు నిర్వహించకుండా కేంద్ర ప్రభుత్వం జాప్యం చేస్తోందని ఆరోపించారు. అలాగే రాష్ట్రవ్యాప్తంగా ప్రాపర్టీ రిజిస్ట్రేషన్ చార్జీలు 7.5 శాతం మాత్రమే ఉండగా, కంటోన్మెంట్ బోర్డులో 11 శాతం వసూలు చేస్తున్నారని, దీనివల్ల ప్రజలు అదనంగా 3.5 శాతం భారం మోస్తున్నారని తెలిపారు. కంటోన్మెంట్ ను, జిహెచ్‌ఎంసి లో విలీనం అయితే ఈ అదనపు భారం తగ్గుతుందని అన్నారు. కంటోన్మెంట్ ను జిహెచ్‌ఎంసిలో విలీనం అయితే డిఫెన్స్ భూముల సమస్య కూడా పరిష్కారమై, నియోజకవర్గంలోని పేద ప్రజలకు సొంతింటి కల నెరవేరుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా కంటోన్మెంట్ నియోజకవర్గాన్ని వెనుకబడిన నియోజకవర్గంగా గుర్తించి, స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్ కింద సంవత్సరానికి రూ. 50 కోట్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం మంజూరు చేస్తున్న రూ. 5, రూ. 10 కోట్ల నిధులతో ఇంకో 50 సంవత్సరాలైనా నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందదని అన్నారు. గత ప్రభుత్వాల నిర్లక్ష్య ధోరణి వల్ల కంటోన్మెంట్ నియోజకవర్గం అభివృద్ధిలో వెనుకబడిందని ఎమ్మెల్యే శ్రీగణేష్ అసెంబ్లీలో స్పష్టం చేశారు.



# నూతన సర్పంచులు ప్రభుత్వ సంక్షమ ఫలాలను అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా చూడాలి.

### - ఎంపీడీవో సృజనసాహిత్య



**మోమిన్ పేట్ జనవరి 5 (ప్రజా జ్యోతి)** మోమిన్ పేట మండలం లో నూతనంగా ఎన్నికైన సర్పంచులు ప్రభుత్వ సంక్షమ ఫలాలను అర్హులైన లబ్ధిదారులకు అందే విధంగా చూడాల్సిన బాధ్యత సర్పంచ్ పైన ఉందని ఎంపిడిఓ సృజన సాహిత్య అన్నారు. సోమవారం మండల కేంద్రంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులు , పంచాయతీ కార్యదర్శుల తో పరిచయ కార్యక్రమం ఏర్పాటు చేశారు. అనంతరం నూతనంగా ఎన్నికైన సర్పంచులు, ఉప సర్పంచులను సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఖర్చుల వివరాలను ఈనెల 25 తేదీలోపు కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. నూతనంగా ఎన్నికైన సర్పంచులు విద్యావంతులు యువకులు అత్యధికంగా ఉన్నారని, కోల్కొందసర్పంచ్ విద్యావంతురాలు, కరణం కీర్తి రామకృష్ణ తెలంగాణసర్పంచుల సంఘం రాష్ట్ర మహిళా కార్యదర్శిగా ఎన్నికైనందుకు ఎంపీడీవోఅభినందించారు. ప్రభుత్వం ద్వారా వచ్చే పనులను సరైన సమయంలో పూర్తి చేయించాలని సర్పంచులను ఆదేశించారు. అలాగే చీమల్ దరి ఆదర్శ గ్రామాన్ని అధిగమించి తమ తమ గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చి దిద్దుకోవాలని ఎంపీడీవో సర్పంచులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సదానందం, ట్రైనీ కలెక్టర్ పూజ, తాసిల్దార్ రవీందర్, వివిధ శాఖల అధికారులు ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, ఉపసర్పంచ్ లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదాలు జరగకుండా ముళ్ళపొదల తొలగింపు



**తలకొండపల్లి జనవరి05 (ప్రజాజ్యోతి):** గట్టుఇప్పలపల్లి గ్రామ అభివృద్ధికి అన్ని విధాలుగా కృషి చేస్తామని గ్రామ సర్పంచ్ జీనుకుంట్ల చంద్రశేఖర్ తెలిపారు. మండల పరిధిలోని గట్టుఇప్పలపల్లిఅబశ్రీశ్రీ గ్రామం నుండి కల్వకుర్తికి వెళ్లే రహదారిలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ళ చెట్లు ఉండడంవల్ల గతంలో అనేక యాక్సిడెంట్లు జరిగినట్లు సర్పంచ్ తెలిపారు. భవిష్యత్తులో ఏలాంటి ప్రమాదాలు జరగకుండా చూసేందుకు సోమవారం జేసిబి సహాయంతో రోడ్డుకు ఇరువైపులా చెట్లను ముళ్ళపోదల్లను తొలగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ అనిత విజయ్, వార్డుఅబశ్రీశ్రీ సభ్యులు మండల అమృతమల్లయ్య, శెట్టి రాజశేఖర్, కొండమోని రాజశేఖర్, ఎంగి వెంకటమ్మరాజు, దుబ్బ మల్లేష్, కోల శ్రీను సీనియర్ నాయకులు లక్ష్మణరావు, ముత్యాలు, గుడ్రాతి జంగయ్య, జంగోజీ, శివారెడ్డి, కోల రామస్వామి, జెట్టి రాజ్ కుమార్, పెంటమాల రమేష్, జోలం శ్రీశైలం, రాజు, గాజుల ఆంజనేయులు, నిరటి యాదయ్య, బి. లక్ష్మయ్య, జోలం వెంకటయ్య తదితరులు ఉన్నారు.

# నాగారం గ్రామాభివృద్ధి చేయడమే నా లక్ష్యం

### - గ్రామాన్ని అన్నిరంగాలలో అభివృద్ధి చేస్తా
### - గ్రామాన్ని ఉత్తమ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతా
### - నాకు ఓటు వేసి గెలిపించిన గ్రామ ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన
### - నాగారం గ్రామ సర్పంచ్ బండారి లింగం



**మహేశ్వరం, జనవరి 05, (ప్రజా జ్యోతి)** నాగారం గ్రామాభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని నాగారం గ్రామ సర్పంచ్ బండారి లింగం అన్నారు. ఈ సందర్భంగా నాగారం గ్రామ సర్పంచ్ బండారి లింగం మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలను స్వయంగా ఆయన పరిశీలించారు. గ్రామ సర్పంచ్ గా గెలిపించిన గ్రామ ప్రజలకు పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామ ప్రజలు నాపై నమ్మకం విశ్వాసంతో గెలిపించిన ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో సిసి రోడ్లు, డ్రైనేజ్, వాటర్, స్ట్రీట్ లైట్లు, మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు. గ్రామ ప్రజలకు ప్రధాన సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు. గ్రామంలో ఎలాంటి సమస్యలు ఉన్న తన దృష్టికి తీసుకురావాలని వాటిని పరిష్కారం చేస్తానని సర్పంచ్ లింగం అన్నారు. గ్రామంలో డ్రైనేజ్ చెత్తాచెదారం లేకుండా క్లీన్ అండ్ గ్రీన్ గా చేయాలని గ్రామ ప్రజలు కూడా సహకరించాలని ఆయన కోరారు. అన్ని గ్రామాల కన్నా మన నాగారం గ్రామాన్ని ఉత్తమ గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దడానికి నిరంతరం కృషి చేస్తానని గ్రామ సర్పంచ్ బండారి లింగం అన్నారు.

# కోటబాస్పల్లిలో ఉచిత కంటి వైద్య శిబిరం

### -50మందిని కంటి ఆపరేషన్ కు తరలింపు



**తాండూరు జనవరి 5 ప్రజా జ్యోతి :-** తాండూరు మండలం కోటబాస్పల్లి గ్రామంలో సోమవారం రోజు సిటీ కేబుల్ యండి గొట్టిగా నర్సింహా రెడ్డి సూచనల మేరకు తన తండ్రి మాజీ ఎంపీపీ గొట్టిగ మహిపాల్ రెడ్డి జ్ఞాపకార్థం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామని గొట్టిగ సంధ్యారాజశేఖర్ రెడ్డి చెప్పారు. ఈ కార్యక్రమాన్ని కోటబాస్పల్లి గ్రామ సర్పంచ్ స్వరూప వెంకట్ రాం రెడ్డి , స్థానిక మహిళా నాయకురాలు గొట్టిగా సంధ్యా రాణి, వైద్య సిబ్బంది తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ స్వరూప రెడ్డి మాట్లాడుతూ గ్రామంలో ఎంతోమందికి ఉపయోగపడే విధంగా కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. అనంతరం గ్రామానికి చెందిన గొట్టిగ సంధ్య రాణి మాట్లాడుతూ తాండూరు సిటీ కేబుల్ ఎండి గొట్టిగ నరసింహారెడ్డి (బాబన్న), కాంగ్రెస్ పార్టీ ఏ బ్లాక్ అధ్యక్షుడు లొంకా నర్సింలు సహకారంతో హైదరాబాద్ శంకరన్ కంటి ఆసుపత్రి వైద్య బృందంచే ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. ఇట్టి వైద్య శిబిరంలో సుమారు 300 మందికి పైగా కంటి పరీక్షలు చేయగా అందులో 50 మంది కంటి సమస్యతో బాధపడుతున్నట్లు గుర్తించిన వైద్యులు ఆపరేషన్ కోసం హైదరాబాద్ శంకరన్ కంటి ఆసుపత్రి కి ప్రత్యేక బస్సులో తరలించినట్లు చెప్పారు. కంటి సమస్యతో బాధపడుతున్న అందరికీ కూడా ఆపరేషన్ల అనంతరం సురక్షతంగా ఇంటికి చేర్చే బాధ్యత కూడ తాను తీసుకున్నట్లు గొట్టిగ సంధ్యరాజశేఖర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జగదీష్, వైద్య సిబ్బంది గ్రామస్తులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులు ఇసుక కోసం ఎమ్మార్వో కార్యాలయం వద్ద ఆందోళన

### - యాలాల మండలానికి ఇసుక రించులను ఏర్పాటు చేయలేదు
### - యాలాల ఎమ్మార్వో వెంకటస్వామి



**యలాల జనవరి 5 ప్రజా జ్యోతి** మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయానికి ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులు తరలివచ్చారు. కార్యాలయం ముందు బైటాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పలువురు లబ్దిదారులు మాట్లాడుతూ.. ప్రభుత్వం మండలంలో 42 మంది లబ్దిదారులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని తెలిపారు. ఇప్పటివరకు స్లాబ్ దశ వరకు నిర్మాణాలు చేపట్టినట్లు వెల్లడించారు. అయితే ఇండ్ల నిర్మాణానికి ఇసుక కొరత ఏర్పడడంతో నిర్మాణాలు ఆగిపోయాయని చెప్పుకొచ్చారు. ఇసుక తరలింపుకు అనుమతులు ఇవ్వాలని అధికారులను కోరినా పట్టించుకోవడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. ఇతర మండలాల్లో ఇదిరమ్మ ఇండ్లకు ఉచితంగా ఇసుక మంజూరు చేస్తున్నారని, ఇక్కడ మాత్రం అధికారులు పట్టించుకోవడం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. కార్యాలయం ముందు లబ్దిదారులు చేస్తున్న దర్నావద్దకు తహసీల్దార్ వెంకట స్వామి చేరుకుని మాట్లాడి నచ్చజెప్పే ప్రయత్నం చేశారు. మండలంలో ఉన్న కాక్రవేణి. కాగ్నానదిలో నుంచి ఇసుక అనుమతులు ఇవ్వకుండా.. కొడంగల్, బషీరాబాద్, పెద్దేముల్ మండలాల్లో నుంచి ఇసుక తరలింపుకు అనుమతులు ఉండడంతో లబ్దిదారులు మరింత ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ అనుమతులు ఇవ్వకుండా 30 కిలోమీటర్ల దూరం నుంచి ఏ విధంగా తెచ్చుకోవాలని ప్రశ్నించారు. మండలంలోనే కాక్రవేణి. కాగ్నానది ఉన్న ఇందిరమ్మ ఇళ్లకు ఇసుక అనుమతులు ఇవ్వాలని అధికారులను డిమాండ్ చేస్తూ.. యాలాల ఎమ్మార్వో వెంకటస్వామికి వినతిపత్రం అందజేశారు.

# వికారాబాద్‌లో అపోలో ఫార్మసీ జాబ్ మేళా



**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 05(ప్రజా జ్యోతి):** జిల్లా ఎంప్లాయివె ుంట్ కా ర్యాలయం, ఐటీఐ క్యాంపస్ వికారాబాద్‌లో జనవరి 7వ తేదీ బుధవారం ఉద˘యం 10:30 గం టలకు జాబ్ మేళా నిర్వహిం˘నున్నట్లు జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి షేక్ అబ్దుస్ సుభాన్ తెలిపారు. ఈ జాబ్ మేళాలో అపోలో ఫాంˇమీసీలో 100కు పైగా ఫార్మసిస్ట్, ఫార్మసీ అసిస్టెంట్, అప్రెంటిస్ పోస్టులకు నియా మకాలు జరుగుతాయని అన్నారు. వికారాబాద్, హైదరాబాద్ ప్రాంతాల్లో ఉద్యో గ అవకాశాలు ఉన్నాయని, పదో తరగతి నుంచి ఎం.ఫార్మసీ వరకు అర్హత కలిగిన నిరుద్యోగ యువతీ యువకులు హాజంుకావచ్చని తెలిపారు. ఎంపికైన వారికి నేరుగా ఉద్యోగం కల్పించబడ˘తుందని పేర్కొన్నారు. ఇతర వివరాలకు జాబ్ మేళా నిర్వాహకుడు మియా సాబ్‌ను 9676047444 నంబర్‌లో సంప్రదించవచ్చని తెలిపారు.

## ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన కమల్పూర్ సర్పంచ్ బోయిని సత్యమ్మ



**యాలాల్ జనవరి 5 ప్రజా జ్యోతి** యలాల్ మండలం పరిధిలోని కమల్పూర్ గ్రామ సర్పంచ్ బోయిని సత్యమ్మ ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళల అభివృద్ధికి తమ ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలని సంకల్పంతో అనేక కార్యక్రమాలు అమలు చేస్తుందని గుర్తు చేశారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాణమ్మ గ్రామ మహిళా అధ్యక్షురాలు బసమ్మ ఈవో కాశప్ప గ్రామ పెద్దలు మహిళల్లో తదితరులు పాల్గొన్నారు

## మైనారిటీలకు రెండు కీలక పథకాలు

### - మహిళలకు రూ.50 వేల సహాయం.. యువతకు ఉచిత బైకులు



**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 5 (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ (టీజీ ఎం ఎఫ్ సి) ఆధ్వర్యంలో ఫకీర్, దూదేకుల తో పాటు ఇతర దుర్బల ముస్లిం వర్గాలకు చెందిన నిరుద్యోగ యువ త, మహిళల ఆర్థికాభివృద్ధి లక్ష్యంగా రెండు ప్రతిష్ఠాత్మక పథకాలను ప్రారంభించినట్లు జిల్లా మైనారిటీ సంక్షమ శాఖ అధికారిని రాజేశ్వరి తెలిపారు. ఇందిరమ్మ మైనారిటీ మహిళ యోజన కింద వితంతువులు, విడాకులు పొందిన వారు, అనాధ మైనారిటీ మహిళలకు ఒక్కసారిగా రూ.50,000 ఆర్థిక సహాయం అం దించనున్నారు. ఈ మొత్తాన్ని చిన్న వ్యాపారాలు, వీధి వ్యాపారాల కోసం వినియోగించుకోవచ్చని తెలిపారు. అదేవిధంగా రేవంత్ అన్నా కా సహారా మీ స్కీన్ లియో పథకం ద్వారా అర్హత కలిగిన మైనారిటీ నిరుద్యోగ యువతకు ఒక్కొక్కరికి రూ.1 లక్ష విలువ గల మోపెడ్, బైక్ లేదా ఈ-బైక్‌ను ఉచితంగా అందించనున్నారు. వికారాబాద్ జిల్లాకు చెందిన అర్హత, ఆసక్తి గల అభ్యర్థులు ఓ బి ఎం ఎస్ ఆన్లైన్ పోర్టల్ https://tgobmmsnew.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.ఆన్లైన్ దరఖాస్తుల స్వీకరణ జనవరి 5 నుంచి 10వ తేదీ అర్ధరాత్రి వరకు ఉంటుందని తెలిపారు. అర్హతలుగా దరఖాసుదారు ఫకీర్,దూదేకుల,దుర్బల ముస్లిం వర్గానికి చెందినవారై ఉండాలని, వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షలకు మించకూడదని పేర్కొన్నారు. వయస్సు 21 నుంచి 55 సంవత్సరాల మధ్య ఉండాలని, ఆధార్, రేషన్ కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. గత ఐదేళ్లలో మైనారిటీ కార్పొరేషన్ లేదా ప్రభుత్వ సబ్సిడీ పొందిన వారు ఈ పథకాలకు అనర్హులని అధికారులు స్పష్టం చేశారు. ఇతర వివరాలకు 7993357103 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

## బషీరాబాద్ నూతన సర్పంచును సన్మానించిన ఎంఈఓ ఎంపీడీవో పిఆర్ టి యు యుటిఎఫ్ మండల అధ్యక్షులు



**బషీరాబాద్ జనవరి 05 ప్రజా జ్యోతి** బషీరాబాద్ నూతన సర్పంచ్ ఎస్ వెంకటేష్ మహారాజ్ ను సోమవారం రోజు మండల విద్యాధికారి కార్యాలయ ం లో శాలువ పూలమాలతో మండల విద్యాధికారి రాములు, ఎంపీడీవో శ్యామ్, పి ఆ ర్ టి ఓ మండల అధ్యక్షుడు నరసింహారెడ్డి, యుటిఎఫ్ మండల అధ్యక్షుడు ఎస్ రవికుమార్ శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంలో యుటి ఎఫ్ క్యాలెండర్ మండల విద్యాధికారి, ఎంపీడీవో నూతన సర్పంచ్ ఆధ్వర్యంలో క్యాలెండర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అబ శ్రీ శ్రీ ఉపాధ్యాయులు నాగరాజ్, శేషగిరి, యుటిఎఫ్ ప్రధాన కార్యదర్శి వెంకటప్ప, జిల్లా ఉపాధ్యక్షులు నర్సింలు, జిల్లా కార్యదర్శి జమున, కార్యదర్శి వెంకటయ్య, కా ర్యదర్శి ఎల్ ప్రకాష్, డైరెక్టర్ మునీర్, వివిధ పాఠశాల జిహెచ్ఎంలు, ఉపాధ్యాయులు టీచర్స్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలి

### - జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్





**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 05(ప్రజా జ్యోతి):** ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన ప్రజా ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 85 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు, ఆర్‌డీఓలు, జిల్లా అధికారులకు వినిపించారు. పెన్షన్‌లు, భూ సమస్యలు, వ్యవసాయం, గృహ నిర్మాణానికి సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వచ్చినట్లు తెలిపారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండిం గ్‌లో ఉంచకుండా ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# కదులుతున్న ట్రైన్ లో నుంచి జారిపడ్డ యువకుడు మృతి

### -కన్నీటి పర్యంతమైన స్థానిక ప్రజలు, కుటుంబ సభ్యులు



**తాండూరు జనవరి 5ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం అంతారం గ్రామానికి చెందిన కేసి మహేష్ అనే యువకుడు కదులుతున్న రైలు నుంచి ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందిన ఘటన సోమవారం చోటు చేసుకుంది. రైల్వే పోలీసులు, స్థానిక ప్రజలు తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ రైల్వే స్టేషన్ నుండి తాండూరు వైపుకు ట్రైన్లో వచ్చే క్రమంలో కదులుతున్న రైలులో నుంచి ప్రమాదవశత్తు జారీ పడడంతో రెండు కాళ్లపై నుండి ట్రైన్ వెళ్లినట్లు చెప్పారు. దీంతో రెండు కాళ్ళ కు తీవ్రమైన గాయాలు కావడంతో గమనించిన స్థానికులు చికిత్స కోసం హైదరాబాద్ తరలించినట్లు చెప్పారు. అక్కడ చికిత్స పొందుతు మృతి చెందినట్లు వివరించారు. విషయం తెలుసుకున్న అంతారం గ్రామానికి చెందిన ప్రజలు, తోటి స్నేహితులు,కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమయ్యారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న రైల్వే పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్టు చెప్పారు.

# ఈ సీసీ యాదయ్య మాకొద్దు

- కలెక్టర్ చోరువ తీసుకొని యాదయ్య ను బదిలీ చేయాలి.
- ఐపి కొనుగోలు కేంద్రం మాకొద్దు.
- వడ్ల కొనుగోలు కేంద్రం ఇంచార్జ్ సిసి యాదయ్య పై చర్యలకు డిమాండ్.



**ధారూర్ జనవరి 05(ప్రజా జ్యోతి)** రైతులను మోసం చేస్తూన్న ఐపి సిసి యాదయ్య మాకొద్దని సోమవారం నాడు గ్రామ రైతులు గ్రామసభలో రాతపూర్వకంగా గ్రామ సర్పంచ్ కి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.... వరి ధాన్యం 40 కిలోల 600 గ్రాములు తీసుకోవాల్సి ఉంటుందని రైతులను మోసం చేసి 42 కిలోల భూకం చేస్తున్నారని ఒక్క ధాన్యం బస్తాకు అదనంగా ఒక కిలో ఇవ్వాల్సిందే లేకపోతే మీ వరి బస్తాలు వద్దు అని అంటున్నట్లు రైతులు ఆరోపించారు. ధాన్యాన్ని తూకం చేసినప్పుడు ఒక మాట లోడు చేసి మిల్లర్లకు పంపించిన తర్వాత కొర్రీలు పెడుతూ ఇష్టం వచ్చినట్లు వివరిస్తున్నారని మా పక్క గ్రామమైన గట్టేపల్లి గ్రామానికి జిల్లాస్థాయి అధికారులు వారంలో మూడుసార్లు తనిఖీ చేయగా మా నాగసముందర్ గ్రామంలొ ఉన్న కొనుగోలు కేంద్రాన్ని జిల్లా స్థాయి అధికారులు కానీ మండల స్థాయి అధికారులు కానీ కన్నెత్తి చూడ లేదని ఇదే అదునుగా భావించిన సీసీ యాదయ్య మేము చెప్పిన కాడికి రైతులు ఒప్పుకుంటేనే వరి ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని అన్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయని ఫిర్యాదుల పేర్కొన్నారు.పది సంవత్సరాలు అవుతున్న సీసీ యాదయ్యను మా గ్రామం నుండి ఎందుకు బదిలీ చేస్తలేరు అని రైతులు అన్నారు.సంబంధిత అధికారులు స్పందించి సీసీగా పనిచేస్తున్న యాదయ్య వెంటనే బదిలీ చేయాలని అలాగే వచ్చే యాసంగి వరి పంటను ఐపి వాళ్లకు ఇవ్వకుండా పిఎసిఎస్, సిఎం ఎస్,ద్వారా కొనుగోలు చేయాలని రైతులు కోరారు. గ్రామంలో డిసెంబర్ 14 కంటే ముందు వరి ధాన్యం బిల్లులు చేయడం జరిగిందని నేటికీ రైతులకు డబ్బులు రాలేవని అన్నారు.మండల అధికారులు జిల్లా అధికారులు సంబంధిత అధికారులు చొరవ తీసుకొని సిసి యాదయ్యను తొలగించాలని రైతులు కోరారు.

## పెండింగ్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలి

### - జిల్లా పోలీస్ అధికారులతో ఎస్పీ స్నేహమేహ్రా సమీక్ష సమావేశం

**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 05(ప్రజా జ్యోతి):** జిల్లాలో నేరాల పరిస్థితి, పెండింగ్ కేసులు, దర్యాప్తు పురోగతిని సమీక్షించిన జిల్లా ఎస్పీ స్నేహమేహ్రా పెండింగ్‌లో ఉన్న కేసులను వేగంగా పూర్తి చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. కోర్టు కేసుల్లో బలమైన సాక్ష్యలు సమకూర్చి, ఛార్జ్‌షీట్లు గడువు లోగా దాఖలు చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు బ్లాక్ స్పాట్ల గుర్తింపు, ట్రాఫిక్ నియమాల కఠిన అమలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టా లని ఆదేశించారు. మట్కా, జూదం, గంజాయి వంటి అక్రమ కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపాలని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్లలో 5ఎస్ విధానం అమలు, సీసీటీవీ నిర్వహణ, ప్రజలతో మర్యాదపూర్వక వ్యవహారం ఉండాలని సూచించారు. మహిళలు, పిల్లలు, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. గత నెలలో గుడ్ వర్క్ చేసిన ధారూర్ సీఐ రఘురాములు, పరిగి సీఐ శ్రీనివాస్ రెడ్డి సహా పలువురు పోలీస్ సిబ్బందికి ఎస్పీ క్యాష్ రివా ర్డులు అందజేశారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ బి రాములు నాయక్, డీఎ స్పీలు శ్రీనివాస్ రెడ్డి, యాదయ్య, శ్రీనివాస్, సీఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.



# ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతా

- గ్రామ సర్పంచ్ కొల్లి వెంకటేశ్వర్.
- ఐపి సిబ్బందిని నిలదీసిన రైతులు.
- వడ్లతూకం సరే... వడ్ల కటింగ్ ఎందుకు.
- బయోకేం కంపెనీపై చర్యలకు ఏకగ్రీవంగా తీర్మానం.
- గ్రామంలో నీళ్లు రావడం లేదు.
- బాల్యవివాహాలు చేయవద్దు.



**ధారూర్ జనవరి 05(ప్రజా జ్యోతి)** ఆదర్శ గ్రామ పంచాయతీగా గ్రామాన్ని తీర్చి దిద్దుతానని నాగసముందర్ గ్రామ సర్పంచ్ కొల్లి వెంకటేశ్వర్ అన్నారు.సోమ వారం నాడు గ్రామ పంచాయతీ కార్యాలయంలో గ్రామసభ సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని యువత మాట్లాడుతూ...వార్డులలో నీళ్లు రావడం లేదని అలాగే సీసీ రోడ్లు మురుగు కాలువలు లేవని గ్రామ యువకులు గ్రామ సభ దృష్టికి తీసుకువచ్చారు.అలాగే ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వెనకాల ఇటీవలే కల్వర్టు నిర్మించినందుకు గ్రామ సర్పంచ్ కు ధన్యవాదాలు తెలిపారు.అలాగే బేగారీ రవీందర్ పొలం వద్ద నిర్మాణంలో ఆగిపోయిన కల్వరును పూర్తిచేయాలని సభా దృష్టికి తీసుకువచ్చారు.గ్రామ ప్రజలు రైతులు బయోకేం కంపెనీ నుండి వెలువడుతున్న దుర్వాసనతో ప్రజలు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని కంపెనీ నుండి దుమ్ము వలన పంటలు పండడం లేదని సభా దృష్టికి తీసుకువచ్చారు కంపెనీపై చర్యలు తీసుకునేందుకు గ్రామసభలో ఏకగ్రీవంగా తీర్మానించారు.వరి ధాన్యం తూకం చేసి రైస్ మిల్లులకు పంపించిన కూడా డబ్బులు రావడం లేదని సభా దృష్టికి రైతులు తీసుకువచ్చారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న సఫాయి కార్మికులకు బ్లౌజులు, నూతన వస్త్రాలు,బూట్లు ఇప్పించాలని ప్రాథమిక పాఠశాలలో నిరుపయోగంగా ఉన్న పాఠశాల గదులను డిస్మెంటల్ చేయాలని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీసీ కెమెరా ఏర్పాటు చేయాలని సభ దృష్టి తీసుకురావడం జరిగింది. అలాగే గ్రామంలో మద్యపాన నిషేధం కోసం కృషి చేయాలని కోట్ పల్లి అలుగు పై హై లెవెల్ బ్రిడ్జి నిర్మాణం కోసం కృషి చేయాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసిస్ట్,స్టాఫ్ నర్స్, పోస్టులు ఖాళీగా ఉన్నందువలన ఇబ్బందులు జరుగుతున్నాయని సభ దృష్టికి తీసుకురాగా స్పందించిన గ్రామ సర్పంచ్ దశలవారీగా గ్రామంలో ఉన్న అన్ని సమస్యలకు పరిష్కారం చేస్తానని నాగసముందర్ గ్రామపంచాయతీ ని ఆదర్శ గ్రామంగా తీర్చి తీర్చేదిద్దడమే నా లక్ష్యమని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ మదారి సంగీత యాదప్ప.మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్ దేవేందర్ రెడ్డి,గ్రామ పంచాయతీ కార్యదర్శి ప్రశాంత్ కుమార్, గ్రామ పాలన అధికారి సమీర్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమేష్, వెటర్నరీ డాక్టర్ బాబ్జి రామ్, ప్రాథమిక పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మోరంగపల్లి అశోక్,ఏఈఓ హరి ప్రసాద్, వార్డు మెంబర్లు ఏఎన్ఎం.రాధా రాణి,యాదమ్మ.అంగన్వాడి టీచర్లు భాగ్యలక్ష్మ.జగదీశ్వరి, చంద్రకళ.ఆశా వర్కర్లు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# పుట్టపహాడ్ గ్రామంలో నూతన శకం ఆరంభం

### జయరాం నాయక్ తండాలో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా తొలి అడుగులు కొత్త సర్పంచ్ బోయిని అంజిలయ్య గ్రామస్తుల బ్రహ్మరథం



**కులకచర్ల, జనవరి 05 ప్రజా జ్యోతి** కులకచర్ల మండల పరిధిలోని పుట్టాపహాడ్ గ్రామంలో నూతన శకం ఆరంభమైంది. ఇటీవలే గ్రామ సర్పంచ్‌గా బాధ్యతలు స్వీకరించిన బోయిని అంజలయ్య ప్రజా సంకల్పంతో ముందడుగు వేస్తూ, ఏళ ్ల తరబడి తండాలో గ్రామాన్ని వేధిస్తున్న తాగునీటి సమస్య పరిష్కారానికి కార్యా చరణ ప్రారంభించారు.సర్పంచ్‌గా పదవీ బాధ్యతలు చేపట్టిన వెంటనే గ్రామంలోని బోర్లు, పైప్‌లైన్‌లు, వాటర్ ట్యాంకుల పరిస్థితిని స్వయంగా పరిశీలించిన బోయిని అంజలయ్య, సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ తక్షణ చర్యలకు శ్రీకారం చుట్టారు. తాగునీటి సరఫరాలో లోపాలను గుర్తించి, ప్రతి ఇంటికీ నిరంతర స్వచ్ఛమైన నీరు అందాలనే లక్ష్యంతో ప్రణాళికాబద్ధంగా పనులు ప్రారంభించడం గ్రామస్తుల్లో విశేష హర్షం కలిగించింది.యువతతో పాటు మహిళలు, వృద్ధులు సైతం సర్పంచ్ బోయిని అంజలయ్య చేపడుతున్న ప్రజా హిత కార్యక్రమాలకు మద్దతు తెలుపుతూ బ్రహ్మరథం పడుతున్నారు. “మాటల్లో కాదు, పనుల్లో చూపిస్తున్న నాయకత్వం ఇదే” అంటూ గ్రామ ప్రజలు ప్రశంసలు కురిపిస్తున్నారు.ఈ సందర్భంగా బోయిని అంజలయ్య మాట్లాడుతూ, “గ్రామ అభివృద్ధే నా లక్ష్యం. తాగునీరు, పారిశుధ్యం, రోడ్లు, విద్య వంటి మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టి పుట్టాపహాడ్ ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతాను” అని స్పష్టం చేశారు. పుట్టపహాడ్ లో మొదలైన ఈ మార్పు ప్రయాణం భవిష్యత్తులో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలకు దారితీయనుందని గ్రామ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కొత్త సర్పంచ్ నాయకత్వంలో గ్రామం అభివృద్ధి బాటలో వేగంగా ముందుకెళ్తుందనే విశ్వాసం ప్రతి ఒక్కరిలో కనిపిస్

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కాంగ్రెస్ కుట్రలు మరోసారి బయటపడ్డాయి

### -డా. మెతుకు ఆనంద్

**వికారాబాద్ ప్రతినిధి, జనవరి 05 (ప్రజా జ్యోతి):** ఫోన్ ట్యాపింగ్ కేసులో మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు విచారణకు అనుమతి ఇవ్వాలంటూ కాంగ్రెస్ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేయడంతో కాంగ్రెస్ కుట్రలు మరోసారి వెలుగులోకి వచ్చాయని బీఆర్ఎస్ నాయకుడు డా. మెతుకు ఆనంద్ అన్నారు.ఈ కేసులో చర్యలు చేపట్టేందుకు అనుమతి కోరగా, అత్యున్నత న్యాయస్థానం తిరస్కరించిందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా నిజానిజాలను ప్రజలు గమనిస్తున్నారని వ్యాఖ్యానించారు. ప్రతి అంశంలోనూ బీఆర్ఎస్ నాయకులపై తప్పుడు ఆరోపణలు చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ పనిగా మారిందని విమర్శించారు. ఇప్పటికైనా తప్పుడు కేసులు పెట్టడం మానేసి ప్రజా శ్రేయస్సుపై దృష్టి సారించాలని కోరారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్ని ప్రయత్నాలు చేసినా చివరికి గెలిచేది న్యాయం, ధర్మమేనని డా. మెతుకు ఆనంద్ స్పష్టం చేశారు.



# మూడు ఇసుక ట్రాక్టర్లు పట్టివేత





**బషీరాబాద్ జనవరి 05 ప్రజా జ్యోతి** ఎలాంటి అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న మూడు ట్రాక్టర్లను పట్టివేత ఎస్ఐ నుమాన్ అలీ తెలిపిన వివరాల ప్రకారం తేదీ 05.నాడు రాత్రి 2:30 గంటల సమయంలో పెట్రోలింగ్ విధులలో ఉన్నటువంటి బషీరాబాద్ పోలీస్ వాళ్లకి ఎక్మాయి నుండి మైల్వార్ గ్రామానికి ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నది అనే నమ్మదగిన సమాచారం మేరకు ఎక్మాయి గ్రామ శివారుకు వెళ్ళగా అక్కడ ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమ ఇసుక రవాణా చేస్తున్నటువంటి మూడు ట్రాక్టర్లు 1) ఏపీ 22 ఎఎ 7084 2) టీఎస్ 34 కే 0607 మరియు ట్రాలీ నెంబర్ టీఎస్ 34 టి 4605, 3) కేఏ 32 టీఏ5505 లను గుర్తించి, అట్టి ఇసుక ట్రాక్టర్లను డ్రైవర్లు అయిన ఎక్మాయి గ్రామానికి చెందిన 1) కర్ణం అంబు తండ్రి జగ్గప్ప, 2) ఎండి సాజిద్ తండ్రి గుడ్ సాబ్, 3) వహాబ్ తండ్రి మైముద్ లను పోలీస్ స్టేషన్ కి తీసుకుని వచ్చి కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ నుమాన్ అలీ తెలిపారు.

# అంజయ్యను పరామర్శించిన దావూద్.



**ధారూర్ జనవరి 05(ప్రజా జ్యోతి)** ఇటీవలే రోడ్డు ప్రమాదంలో గాయపడిన మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అంజయ్య ను సోమవారం నాడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎండి దావుద్.అమరేశ్వర్. స్వయంగా ఇంటికి వెళ్లి పరామర్శించి ఆరోగ్య పరిస్థితులపై అడిగి తెలుసుకున్నారు.తొందరగా కోలుకోవాలని వారు కోరారు. మీరు వెంబడి కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# అగ్గనూర్ ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో

### సర్పంచు మంజుల ఉప సర్పంచ్ వెంకటయ్యను ఘనంగా సత్కరించారు




**యాలాల :(జనవరి 05) ప్రజా జ్యోతి** అగ్గనూర్ జడ్పిహెచ్ఎస్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం నూతన సర్పంచ్ మంజుల ఉప సర్పంచ్ ఉప్పరి వెంకటయ్యను ఘనంగా సన్మానిస్తున్న అగ్గనూర్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం ఇటీవలే గ్రామపంచాయతీ ఎన్నికల్లో విజేతగా నిలిచిన అగ్గనూర్ గ్రామ సర్పంచిగా మంజుల భీవప్ప ఉప సర్పంచ్ వెంకటయ్య గ్రామపంచాయతీ కార్యాలయం నందు ఏర్పాటు చేసిన సన్మాన మహోత్సవ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యా యులు ఉపాధ్యాయ బృందం వారిని ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల అభివృద్ధికి మౌలిక వసతులు ఏర్పాటుకు గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్ వార్డ్ మెంబర్స్ అందరూ సహాయ సహకారాలు అందించి పాఠశాల విద్యాభివృద్ధికి తోడ్పడాలని వారు నూతన సర్పంచిని ఉద్దేశించి మాట్లాడారు ముమ్ముందు పాఠశాల అభివృద్ధికి సహకారాలు అందించాలని వారు ఈ సందర్భంగా కోరారు